నం. 6322
కొనవలసిన
పట్టుపటలకు
(ప్రత్యామ్నాయాలు లేని పట్టు వ్యాపారులు)
మాజేటి రామమోహన్ రావు
మెయిన్ బ్రాంచ్ విజయవాడ-1

PUBLISHED SIMULTANEOUSLY FROM MADRAS & VIJAYAWADA

ఆంధ్రపత్రిక

Regd. No. M. 1118 FOUNDER LT. SODHARAKA K. NAGESWARA RAO సంపుటం 53 సంచిక 170

మదరాసు బుధవారం 21-9-1966 THE ANDHRA PATRIKA 6 పుటలు 10 పైసలు (విమానంద్వారా 14 పైసలు)

కమిరాజ్ ఎన్.ఎస్.సేన్ వారి
* సిద్ధిమంతిరధ్వజ *
తడిగుడ్డతో తుడిచి ఉపయోగించండి
ఆదివారపు ఉత్పాదకతను పరిరక్షించండి.
కమిరాజ్ ఎన్. ఎస్. సేన్ & కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్,
18/1 & 19, లోయర్ చిట్పూర్ రోడ్,
కలకత్తా-1.

ఆసియా ఆఫ్రికా దేశాలలో ప్రాంతీయ ఆర్థిక సహకారం ఆవశ్యకత

ఇండోర్లో ప్రశాంత పరిస్థితి: కర్ఫ్యూ తొలగింపు

ఇండోర్, సెప్టెంబర్ 20: 18 గంటల కర్ఫ్యూ అనంతరం ఇండోర్లో నేటి ఉదయం ప్రశాంత పరిస్థితి ఏర్పడింది. ఇవ్వాళ్ళ ఉదయం 6 గంటల నుంచి కర్ఫ్యూ ఎత్తివేయబడింది.

రక్షణమంత్రి శ్రీ చవాన్ నేటి ఉదయం 8 గంటలకు ఇచ్చటినుంచి బయలుదేరి ఢిల్లీకి వెళ్ళిపోయారు. ఇండోర్లోను, ఉజ్జయినిలోను ఆయన కార్యక్రమాలన్నీ రద్దుచేయబడినాయి.

ఇండోర్లో పాఠశాలలు,

[తొలివార్తలు 2వ పేజీలో]

కాలేజీలు ఇవ్వాళ్ళ కూడా తెరవలేదు. అయితే బట్టల దుకాణాలు, ఫ్యాక్టరీలు, బజారులు, ప్రభుత్వ కార్యాలయాలు మామూలుగా పనిచేస్తున్నాయి.

టెక్స్టైల్ కార్మికుల వేతన సంఘం కూడా నేటి ఉదయం ఇచ్చట అనుకున్న ప్రకారం సమావేశమైంది.

ఇవ్వాళ్ల మధ్యాహ్నంవరకు నగరంలో ఎటువంటి అఘాయిత్యపు సంఘటనలుగాని జరగలేదు. అయితే జాగ్రత్తకోసం జిల్లా అధికారులు నగరంలో ఇంకా గట్టి బందోబస్తును ఆచరణలో పెట్టి, పరిస్థితి చెడకుండా చూస్తూవున్నారు.

ఉజ్జయినిలో కూడా పరిస్థితులు ప్రశాంతంగా వున్నట్లు అక్కడినుండి ఇచ్చటకు అందిన వార్తలవలన తెలుస్తున్నది. మొన్న శనివారంనాడు అచ్చట విద్యార్థులకు పోలీసులకు ఘోరమైన సంఘర్షణలు జరిగి వున్నాయి. అచ్చట కూడా కర్ఫ్యూను ఎత్తివేశారు.



కామన్ వెల్త్ అర్థికమంత్రుల మహాసభలో పాల్గొనడానికి ఈనెల 17 వ తేదీన మాంట్రియల్కు వెళ్లుతున్న కేంద్ర అర్థికమంత్రి శ్రీ చౌధురికి పాలం విమానాశ్రయంలో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి వీడ్కోలిచ్చారు.

జ్యోతిబాసు ఇంటిముందు ప్రదర్శన

కలకత్తా, సెప్టెం 20: పశ్చిమ బెంగాల్ శాసనసభలో ప్రతిపక్షనాయకుడు శ్రీ జ్యోతిబాసు యింటిముందు దాదాపు రెండు వేలమంది జనం "బెంగాల్ బంధ్"ను పరిమించాలనికోరుతూ ప్రదర్శనలుజరిపారు. 48 గంటలలో 'బంధ్' సెప్టెంబర్ 22, 23 తేదీలలో జరుగవలసి ఉంది.

ఘనా హై కమిషనర్ జనరల్ ఒటూ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 20: భారత్లో ఘనా హైకమిషనర్గా నియమితుడైన జనరల్ ఎఫ్. ఐ. ఏ. ఒటూ నేడు రాష్ట్రపతి భవనంలో రాష్ట్రపతి డా. సర్వేపల్లి రాధాకృష్ణన్కు తనవియోగపత్రాలు అందజేశారు.

ఆ సందర్భంలోఒటూమాట్లాడుతూ పంచతత్వం, జాతీయవిద్యాభోధన మొదలైన నవీన భారత, ఘనాలు వ్యతిరేకిస్తున్నాయన్నారు,

జాన్సన్ ప్రకటన: అమెరికా కూడా కొత్తమార్గాలు అన్వేషించగలదని హామీ

350 కోట్ల విదేశీసహాయం బిల్లుపై అధ్యక్షుని సంతకం

వాషింగ్టన్, సెప్టెంబర్ 20: ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికాలలో ప్రాంతీయ సహకారాన్ని పెంపొందించటానికి అమెరికా కొత్త మార్గాలను అన్వేషించగలదని అమెరికా అధ్యక్షుడు జాన్సన్ ప్రకటించారు.

35020 లక్షల డాలర్ల విదేశీసహాయానికి అధికారం యిచ్చే బిల్లుపై సంతకంచేసే సందర్భంగా నిన్న చేసిన ప్రసంగంలో శ్రీ జాన్సన్ పై విషయం వెల్లడించారు.

సహాయంలో కొంత భాగాన్ని దారిద్ర్యాన్ని తొలగించటానికి వినియోగించటం జరుగుతుందనీ, వ్యవసాయం, ఆరోగ్యం, విద్యారంగాలలో ప్రత్యేక ప్రయత్నాలద్వారా ఈ కార్యక్రమాన్ని నిర్వహించటం జరుగుతుందనీ, శ్రీ జాన్సన్ అన్నారు.

ఈ బిలు సత్వరం కార్యక్రమానికి ఒక నీలింగును నిర్ణయిస్తున్నది. ఇందుకు సంబంధించిన మొత్తాన్ని తరువాత సర్దుబాటు చేయటం జరుగుతుంది. 26270 లక్షల డాలర్ల ఆర్థికసహాయానికీ, 8750 లక్షల డాలర్ల సైనిక సహాయానికీ యీ బిల్లు అనుమతిస్తున్నది.

'దేశాల అభివృద్ధి ఒక్క సంవత్సరంలో జరిగేది కాదని మన అందరకూ తెలుసు. రానున్న సంవత్సరాలలో ఎంతో తీవ్రంగా, ఓర్పుతో, చక్కగా ఆలోచించి కృషిచేయటంవల్లనే ఈఅభివృద్ధి సాధ్యపడుతుంది. ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్నదేశాలే ఈ కృషికి పూనుకోవలసి ఉంది' అని శ్రీ జాన్సన్ అన్నారు.

అయితే సహాయపు బిల్లులో కాంగ్రెస్ కొన్ని నిర్బంధాలు ప్రవేశపెట్టినందుకు శ్రీ జాన్సన్ తమ అసంతృప్తిని వ్యక్తంచేశారు.

సైనికసహాయాన్ని 48 దేశాలకు చేయాలని ప్రభుత్వం ప్రతిపాదించగా 40 దేశాలకు మాత్రమే చేయదగునని కాంగ్రెస్ నిర్ణయించిందనీ, శ్రీ జాన్సన్ ముఖ్యంగా ఈ నిర్ణయాన్ని దృష్టిలో ఉంచుకునే పైవిధంగా అన్నారనీ అధ్యక్షభవనం ప్రతినిధి ఒకరు వెల్లడించారు.

బంకూరాలో కాల్పులు

కలకత్తా, సెప్టెంబర్ 20: బంకూరా పట్టణంలో నేటి ఉదయం పోలీసులు కాల్పులు సాగించినందువల్ల 7 మందికి దెబ్బలు తగిలినట్లు, వారిలో నల్గురు తీవ్రంగా గాయపడినట్లు ఇచ్చటి బంగ్లా కాంగ్రెస్ కార్యాలయానికి అందిన వర్తమానాన్నిబట్టి తెలుస్తున్నది.

ముఖ్యమంత్రి శ్రీ సేన్ అచ్చటకు నేడు వెళ్లారు. ఆయనకు వ్యతిరేకంగా అచ్చట ప్రదర్శనలు జరిగాయని, పోలీసులు ఒక ఊరేగింపును అడ్డగించారని, ఆ వెంటనే సంఘర్షణ ప్రారంభమై, అది పోలీసులచే లాఠీఛార్జి, కాల్పులుదాకా పోయిందని తెలుస్తున్నది.

మధ్య జావాలో పోరాటం: కమ్యూనిస్టు కేంద్రం స్వాధీనం

ఇండోనీషియాలో పెకింగ్ భక్తులకు సైన్యానికి సంఘర్షణ: జకార్తాలో సోదాలు

జకార్తా, సెప్టెంబరు 20: మధ్య జావాలో కమ్యూనిస్టుల కేంద్రం అయిన సిగెలాగా అనే ప్రదేశాన్ని ఇండోనీషియా సైన్యాలు వశపరచుకున్నాయి. ఇచ్చట సైన్యం మధ్య, కమ్యూనిస్టుల మధ్య పోరాటం కొంచెంసేపు జరిగినా ఘోరంగా జరిగింది.

ఈ పోరాటం సందర్భంలో కొంతమంది కమ్యూనిస్టులు ప్రాణాలతో పట్టబడ్డారని, తిక్కినవారు పరినరాలలోవున్న అడవులలోనికి తప్పించుకు పారిపోయారని మధ్యజావాలో బన్జుమాస్ ప్రాంతం ప్రాంతీయ సేనాని లెఫ్టినెంట్ కల్నల్ మూల్జాది పత్రికా విలేఖరులకు తెలియజేశారు.

ఇండోనీషియాలో కమ్యూనిస్టులకు, సైన్యాలకు మధ్య పోరాటంకొనసాగుతూ వున్నట్లు పత్రిక "అంపేరా" కమ్యూనిస్టుల కార్యకలాపాలనుగురించి నేడు ఒక హెచ్చరిక చేసింది. రేపటినుంచి కమ్యూనిస్టులు జకార్తాలో ప్రదర్శనలు ప్రారంభము చేయదలచుకున్నారని, ఇవి 5 రోజులపాటు సాగించాలని వారి పన్నుగడ అని యీ పత్రిక హెచ్చరించింది.

ఇప్పుడు జకార్తాలో సైన్యం అజ్ఞాత కమ్యూనిస్టులకోసము, దాచివుంచిన ఆయుధాలకోసము అన్వేషణ కొనసాగిస్తున్నది.

న్యూఢిల్లీలో 144 వ సెక్షన్

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 20 నిన్నటి రోటక్ సంఘటనల దృష్ట్యా, నగరంలో సభలు, సమావేశాలను నిషేధిస్తూ ఢిల్లీ జిల్లా మేజిస్ట్రేటు, గతరాత్రి రాజధాని నగరంలో 144 వ సెక్షన్ను అమలు జరిపారు.

నాజఫ్ ఘర్, నాంగ్లోయ్, మెహ్రౌలీ ప్రాంతాలు మినహా ఢిల్లీ అంతటా నాలుగు రోజులపాటు యీ ఉత్తరువు అమల్లో ఉంటుంది.

డిసెంబర్ వరకూ థాంట్ ఉద్యోగం

ఐక్యరాజ్యసమితి, సెప్టెంబర్ 19: తాము పదవీ విరమణ చేసే లోపున తమవారమని విషయంలో ఐక్యరాజ్య సమితిసభ్యులొక అంగీకారానికిరాలేక పోయిన పక్షంలో, ఈ సంవత్సరాంతం వరకూ పదవిలో కొనసాగే విషయమై ఆలోచించగలనని సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ నేడిక్కడ అన్నారు.

శ్రీ థాంట్ పదవీకాలం నవంబరు 3వ తేదీతో ఆఖరవుతుంది.

డిసెంబరు 31 వ తేదీ తరువాత కూడ ఉద్యోగంలో ఉండగలరా అన్న ప్రశ్నకు సమాధాన మివ్వటానికి శ్రీ థాంట్ నిరాకరించారు.

ఒక పత్రికా సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ థాంట్ పై విషయం వెల్లడించారు. తూర్పుపశ్చిమ దేశాల సంబంధాలు బాగా దిగజారిపోయాయనీ, నిరాయుధీకరణ, తదితర కీలక సమస్యల విషయంలో సమితి చర్యలకు తీవ్రమైన ఆటంకాలు కలుగుతున్నాయనీ కూడ శ్రీ థాంట్ ఇదే పత్రికా సమావేశంలో ప్రకటించారు.

వియత్నాం విషయంలో ఆసియా శాంతి సుహృద్భావ చర్చల కలిగే ప్రయోజనాలను గురించి శ్రీ థాంట్ అనుమానం వ్యక్తం చేశారు. వియత్నాం యుద్ధాన్ని కమ్యూనిస్టు సిద్ధాంతాల మధ్య, కమ్యూనిస్టేతర సిద్ధాంతాల మధ్య జరుగుతున్న పవిత్ర యుద్ధంగా కొన్ని దేశాలు అభివర్ణిస్తున్నాయనీ, తమ అనుమానానికి అదే కారణమనీ ఆయన అన్నారు.

సమితి ప్రధానకార్యదర్శి వ్యవహరించవలసిన తీరులో తాము వ్యవహరించలేకపోయామనే బాధ తమకు ఉందనీ, కొన్ని రాజ్యాలవారు ప్రధానకార్యదర్శి పదవిని పెద్ద చేయబడిన గుమాస్తా ఉద్యోగంగా పరిగణించటమే యిందుకు కారణమనీ శ్రీ థాంట్ అన్నారు.

కాశ్మీర్ లోయలో వరదలతో జలమయమయిన ప్రాంతాన్ని విమానంనుంచి పరిశీలిస్తున్న కేంద్ర పౌరవిమానయాన శాఖామంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహమద్.

శ్రీ నాగిరెడ్డి ఉపవాస విరమణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెం 20: అతివాద కమ్యూనిస్టు నాయకుడు శ్రీ తరిమెల నాగిరెడ్డి ఇవాళ మధ్యాహ్నం 1.15 లకు నచివాలయంలోని ముఖ్యమంత్రి మందిరంలో ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి చేతిమీదుగా ఇచ్చిన

[తొలివార్తలు 2వ పేజీలో]

నారింజరసమును తీసుకొని ఆరు రోజుల నిరాహారదీక్షను విరమించారు.

కదిరి ప్రాంతమును క్షామ ప్రాంతముగా ప్రకటించి పెద్ద ఎత్తున క్షామ సహాయ కార్యక్రమాలను ప్రారంభించ గోరుతూ కదిరిలో శ్రీ నాగిరెడ్డి నిరవధిక నిరాహారదీక్షను ప్రారంభించి వున్నారు.

✔ పొగాకులు — క్రమమగు పద్ధతిలో పూర్తిగావయసు వారబడి, సున్నితమైన రుచితో బంగారు రంగుగల శ్రేష్ఠమగు. మేలైన వర్జీనియా పొగాకు ఆకులు

✔ మిశ్రమము — చక్కటి సువాసన. ఉత్తమమైన రుచి చక్కటకు నిపుణులచేత సరియైన పాళ్లలో, సరియైన పొగాకుల మిశ్రమము.

✔ ఘాటుతనము — ఎంతో మాటుగా కాకుండా, ఎంతో సున్నితంగా కాకుండా, కాల్చుటకు చాలా మంది తమ సంతృప్తి కొరకు కోరే, సరియైన ఘాటునతము.

✔ ప్యాకింగ్ — మీ సంతృప్తికొరకై, పూర్తిగా తాజాదనాన్ని, సువాసనను నిలబెట్టుటకు ఆకర్షణీయమగు, ఆధునికమైన ప్యాకింగ్.



భారత దేశమందు ఇట్టి పరిశ్రమల్లో పెద్ద స్వదేశీయ సంస్థ
GTC GOLDEN TOBACCO COMPANY PRIVATE LTD.
గోల్డెన్ టొబాకో కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్
బొంబాయి-56.

GT(P)-653-TEL Greens' Advtg.

—5 శాతం క్షౌరపరులకు

మా మేలురకపు క్షౌరపు కత్తులకు, బాల్ పెన్నులకు పేర్ల విజిటింగు కార్డులు మా దగ్గర తయారవుతాయి. ఇంగ్లీషులో వ్రాయండి. Sigma Industries, Umbergaon, Dist Bulsar.

కావలయును

టి. యం. రావు హయ్యర్ సెకండరీ స్కూలు, భట్టిప్రోలు, గుంటూరు జిల్లా. ఫిజికల్ సైన్సు టీచర్ ఉద్యోగమునకు దరఖాస్తులు కోరబడుచున్నవి. శిక్షణ పొందిన లేక పొందని గ్రాడ్యుయేట్లు 26 వ తేదీలోగా ప్రెసిడెంట్‌కు లేక సెక్రటరీకి దరఖాస్తులు పంపవలయును. ఇంటర్వ్యూలు 29 వ తారీఖున అభ్యర్థుల ఖర్చులపై జరుగును.

హెడ్ మాస్టర్.

హోమియోపతి

తెలుగులోకూడ హోమియోపతి వైద్యము పై పోస్టల్ ట్యూషన్‌ను ఛాయగలము. వైద్యం చేయుటకును, ప్రభుత్వమువారి 'B' రిజిస్ట్రేషన్‌నుసంపాదించునందిద్దుటకును యిది మిక్కిలి ఉపయోగమైనది. వివరములుగల తెలుగు ప్రాస్పెక్టస్‌కొఱకు వ్రాయండి.

ది ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోమియోపతీ
6, స్ట్రాంగ్రూమ్‌వీధి, మద్రాసు—1.

చిలకలూరిపేట మునిసిపాలిటీ

టెండరు నోటీసు

ఒక ఎద్దుచే లాగబడు రెండు రబ్బిష్ బండ్లను—ఒకటి సెప్టూల్ బండి, రెండవది సైట్‌సాయిల్ బండి—సరఫరా చేయుటకు ఈ క్రింది సంతకపుదారునిచే 29-9-66 వ. 3 గంటలకు సీల్డు టెండర్లు అందుకొనబడును. టెండర్లు అదేరోజు సా. 4 గంటలకు బాజరైన టెండరర్ల ఎదుట తెరువబడును. స్పెసిఫికేషనులు, టెండరు ఫారములు, ధరావత్తు సొమ్ము వగైరా వివరములు ఆఫీసునుండి పని వేళలలో పొందవచ్చును. టెండరు షెడ్యూళ్లు కొరకు రు. 1/— చెల్లించి ఆఫీసు పనివేళ సమయంలో పొందవచ్చును.

(సం) పి. బాలకృష్ణారావు,
చిలకలూరిపేట. సెక్రటరీ &
15-9-66 స్పెషల్ ఆఫీసర్

విశాఖపట్టణం పోర్ట్ ట్రస్ట్

టెండరు నోటీసు

ఆర్—ఆర్ ప్రాంతము (తుమ్మదల మెట్టకు ఉత్తరమువరకు ప్రాంతము) వందు రీక్లెమేషన్ కంటకములు మరియు అలుగులు వగైరాలు నిర్మించు పనికి అనుభవముగల కంట్రాక్టర్ల నుండి నిర్ణీత ఫారములలో సీలుచేసిన టెండర్లు చీఫ్ ఇంజనీర్, విశాఖపట్టణం పోర్టు ట్రస్టు వారిచే 12-10-66 తేది మ॥ 3 గం॥ వరకు అందుకొనబడి, అదేరోజు మ॥ 3-05 గంటలతర్వాత టెండరు కమిటీ వారిచే హాజరయిన టెండరర్ల సమక్షమున తెరువబడును.

టెండరు ఫారములు మరియు స్పెసిఫికేషనులు వగైరా కావలసినవారు టెండరు పెట్టు ఒక్కటికి రు. 2/- (రెండు రూపాయలు మాత్రం) వంతున ఫైనాన్షియల్ అడ్వయిజర్ & చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్, విశాఖపట్నం పోర్టు ట్రస్టు వారికి ఆఫీసు పనివేళ దినములలో వీలైనంతలోపల చెల్లించి పొందిన రశీదును చీఫ్ ఇంజనీరు, విశాఖపట్టణం పోర్టు ట్రస్టు వారికి దరఖాస్తుతోపాటు జత పరచి పంపి, పొందవచ్చును.

టెండర్లు పెట్టదలచువారు లోగడ మూడు యేండ్ల యందు రు. 40,800/- లకు తక్కువగాకుండా పై పనికి సంబంధించిన పనులు చేసియుండి, ఆ వివరములను దరఖాస్తునకు జతపరిచి పంపి, టెండరు ఫారములు పొందవచ్చును. అట్లు చేయనియెడల టెండరు ఫారములు బాటీచేయబడవు.

టెండరు ఫారములు వగైరా పోస్టుద్వారా కావలసినవారు ఒక్కొక్క పెట్టుకు రు. 2/- (రెండు రూపాయలు మాత్రం) ప్రాకింగు మరియు పోస్టు ఖర్చులకుగాను అదనముగా చెల్లించవలెను.

ఎస్టిమేటు మొత్తం రు. 40,800/-.
చీఫ్ ఇంజనీర్.

గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్
ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటు
ఎగువ సీలేరు హైడ్రో ఎలెక్ట్రిక్ ప్రాజెక్టు, సీలేరు

టెండరు నోటీసు నెం. US—8/66-67

ఈ దిగువ పదార్థాలకు వనికిగాను సీలు వేసిన టెండర్లు శ్రీ సూపరింటెండింగు యింజనీరు, సీలేరు హైడ్రో ఎలెక్ట్రిక్ స్కీము, సీలేరు, విశాఖపట్టణం జిల్లా వారికి తేది 25-10-66 మధ్యాహ్నం 4 గం॥ వరకు పంపవచ్చును. టెండర్లు అదే రోజున సాయంత్రం 4—30 గంటలకు తెరువబడును.

పనియొక్క పేరు	కంట్రాక్టు మొత్తం	ధరావత్తు సొమ్ము	పనిపూర్తి చేయు కాలము	కంట్రాక్టు ఫారము	టెండరు పెట్టు ఖరీదు
	రూ.	రూ.			రూ.
గుంటవాడ దామకు హౌయిస్సు స్టాఫ్ మలు కట్టుట.	1,65,000	4,125	8 నెలలు	K2	30-60

షరా:— 1. టెండరుదార్లు ఎవరైతే రూ. 50,000/- చీఫ్ ఇంజనీరు (ప్రాజెక్టు) మరియు బోర్డు) లేదా చీఫ్ ఇంజనీరు (సివిలు), ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటువారి ఖాతాలోగాని జమకట్టి బాండు వ్రాసియున్నారో వారు కంట్రాక్టు మొత్తములో 1% ఎర్నెస్టు మని డిపాజిట్టు క్రింద జమచేసిన చాలును.

2. టెండరు పెట్టు 20-9-66 తేది తర్వాతి, ఈ ఆఫీసునుండి, ఆఫీసు పని చేయు కాలములలో టెండరు పెట్టు ఖరీదు సేల్సు టాక్సుతో సహా చెల్లించి పొందవచ్చును. టెండరు పెట్టు ఖరీదు దొట్టి, పరిస్థితులలోను వాపసు చేయబడదు.

3. టెండరు పెట్టు ఖరీదు స్టేటు బ్యాంక్ ఆఫ్ ఇండియాలోగాని, సబ్ ట్రెజరీలోగాని లేక సీలేరు సూపరింటెండింగు ఇంజనీరువారి ఆఫీసుకు మనియార్డరుద్వారాగాని ఈ క్రింది భాగాలో జమకట్టి, చలానా లేక రసీదు దరఖాస్తుతో జతపరచి పంపవలెను.

"P. W. III. Other remittances — Receipts on account of Superintending Engineer, Sileru Hydro Electric Scheme, Sileru, Visakhapatnam."

సూపరింటెండింగు ఇంజనీరు.

పాలెరుధరలు

హైదరాబాదు

హైదరాబాదు, సెప్టెంబర్ 20:

1. తెల్లజొన్నలు.	
2. చప్పజొన్నలు.	
3. పచ్చజొన్నలు:	
4. వరుసు	120/128
5. కందులు:	80/85
6. ఎర్రకందులు: (చిన్నవి)	75/78
7. పెసలు.	98/101
8. మినుములు	108/112
9. లంకలు:	
10. శనగలు:	150/155
11. ఉలవలు:	78/80
12. బెల్లము:	61/80
13. మిరియాలు	450/600
14. చింతపండు:	130/170
15. ఉలిగడ్డ	34/46
16. గోధుమలు	140/145
17. ఎర్రగోధుమరవ:	100/115
18. ముక్కగోధుమలు:	130/135
19. కుసుమలు:	110/125
20. నువ్వులు.	190/250
21. లాతివలు: 3 చిన్నది	155/180
22. ఇథారివవ్వు: పెద్దది	250/260
23. ఆముదాలు:	130/135
24. పత్తిగింజలు:	75/80
25. మంచినూనె	44.50
26. పెదకందివవ్వు	115/119
27. చిన్నకందివవ్వు	106/110
28. మినవవ్వు.	138/143
29. పెసరవవ్వు	132/145
30. శనగవవ్వు	
31. సిరిశనగవవ్వు	122/123
32. ఆ. కవవ్వు.	
33. ధనియాలు:	190/250
34. ఇలాతికాయ	140/150

వెండి మార్కెట్

హైదరాబాదు సెప్టెంబర్ 20: నుమ్రాల రావులుగారి చంద్రయ్య వెండి బంగారం వర్తకులు సికింద్రాబాదు బజార్ హైదరాబాదు ఫోన్ నంబర్ 43080.

1. వెండి 1 కిలోగ్రాము:	350.00
2. వెండి 10 గ్రాములు:	3.60

మద్రాస్ మార్కెట్

మద్రాసు, సెప్టెంబర్ 20:

వెండి ధరలు

వెండి కిలోగ్రాం	రు. 370.00
వెండి చిల్లరధర 10 గ్రాములు	రు. 3.75

బంగారం ధరలు

(14 క్యారెట్టు బంగారం)

10 గ్రాములు:	రు. 84.50
1 గ్రాం చిల్లరగా	9.00

వేరుశెనగ నూనె

మద్రాసు గిడంగివద్ద చిల్లరగా 100 కిలోగ్రాములు:	రు. 406.00
వేరుశెనగకాయలు	
కోరమాండల్ 80 కిలోగ్రాం	
వామినల్	రు. 153.00
ఆముదం	
100 కిలో గ్రాం	
తిరువత్తూరు	రు. 370.00
కొబ్బరినూనె	
క్వీలన్ యం. యన్. మూల్	
టేనూ 1కి 16.06 కి.గ్రాం	80.50
ఆరోన్ ,,	రు. 80.00
రాజా ,,	రు. 80.00
వేరుశెనగ పిండి	
—(72కిలో గ్రాములబస్తా	రు. 44.50

జ్యోతిష్యము

అదృష్టజీవితమున్నదా? తెలుసుకొనేవారు పోస్టుకార్డుపై ఒక పండు పేరు, సుమారు వయస్సు, పూర్తిపేరు, అడ్రసుతో వ్రాసి పంపండి. కేరళ జ్యోతిష శాస్త్రప్రకారం వ్యాపారం, ఉద్యోగం, వ్యవహారములు, వివాహం, సంతానం, స్త్రీ సుఖములు, లాటరీ, అదృష్ట ఘడియలు, దూరయాత్రలువగైరా వివరములు 12 నెలలకు కన్నన్నముగా వ్రాసి రు. 2.75కు పిపి. చేయబడును. వంశపారంపర్యంగా వచ్చుతి చెందిన— ఎం. షరీఫ్ జ్యోతిషి.
పాత్తూరువారితోట, గుంటూరు. (ఎ.పి.)

మధ్య ప్రదేశ్ పట్టణాలలో మళ్లీ విద్యార్థుల పదర్శనలు

ఉజయిని, గ్వాలియర్‌లలో ఉద్రిక్త పరిస్థితి: ఇందోర్‌లో విద్యాసంస్థల మూసివేత

భోపాల్, సెప్టెంబరు 20: శనివారం సాయంకాలంనుంచి అణగిపోయినట్లు కనిపించిన విద్యార్థుల ఆందోళన నిన్నటి నుంచి మరల ఉధృతమయింది. ఇందోర్, ఉజ్జయిని, గుణ నగరాలలో విద్యార్థులు తీవ్రమైన ప్రదర్శనాలు జరిపారు. గ్వాలియర్, ఉజ్జయినీ నగరాలలో ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది.

ఇందోర్‌లో సెప్టెంబర్ 14 నుంచి అమలులోవున్న నిషేధాజ్ఞలను ఉల్లంఘించి, విద్యార్థులు పూరేగింపు జరిపారు. రైల్వే స్టేషన్‌వద్ద చెదరిపోవలసిందని అధికారులు హెచ్చరించినప్పటికీ, చెదరిపోలేదు. అందువల్ల నిన్నటినుండి 18 గంటల కర్ఫ్యూ ఉత్తరువులు అమలు పరచబడ్డాయి.

కర్ఫ్యూ ఉత్తరువులు అమలు జరిగిన తర్వాతగూడా విద్యార్థులు రెండవమారు గుంపులుగాచేరి బస్సులను, తక్కిన బళ్లను అపడం ప్రారంభించారు. నిన్న జరిగిన రెండు పూరేగింపులలోను, ఒక కాంగ్రెస్ కార్పొరేషన్ సభ్యునితోసహా (ఇతడు విద్యార్థి కూడా) 21 మంది విద్యార్థులు అరెస్టు చేయబడ్డారు. 7 చిల్లరపల్లర అల్లర్లు జరిపినందుకు మరి 45 మంది అరెస్టు చేయబడ్డారు.

ఇందోర్‌లో పెక్కుచోట్ల రాళ్లురువ్విన సంఘటనలు గూడ తెలియవచ్చాయి. ఒక చోట భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ వి. వి. ద్రావిడ్ మోటారుకారుపై రాళ్లు రువ్వబడ్డాయి. కారులోపలి వారికి ఒకరికి రాతిదెబ్బ తగిలింది. రాతిదెబ్బ తగిలినవారు కేంద్ర టెక్స్‌టైల్ పరిశ్రమ నేజబోర్డు సభ్యుడు.

ఇందోర్‌లోని అల్లర్లలో ఒక పబ్లిక్ స్పెక్టరుతోసహా ఐదుగురు పోలీసువారు క్షతగాత్రులయ్యారు. అల్లర్లిమూలంగా రక్షణ శాఖామంత్రి శ్రీ వై. బి. చవాన్ నిన్న తన కార్యక్రమాన్ని వాయిదా వేసుకోవలసి వచ్చింది. ఉజ్జయినిలో సాంస్కృతిక నమూనేళ ప్రారంభోత్సవం కూడా ఆయన రద్దు చేశారు.

ఇందోర్‌లో పాటశాలలు, కళాశాలలు నేడు కూడా మూసివేయవలసిందిగా ఉత్తరువులు చేయబడ్డాయి.

విదిశలో బాష్పవాయు ప్రయోగం

విదిశ పట్టణంలో కోత్వాలి పోలీసుస్టేషన్ సమీపంలో పోగయిన విద్యార్థులను చెదరగొట్టడానికి పోలీసులు బాష్పవాయువును ప్రయోగించారు. 144 వ సెక్షన్‌ను ఉల్లంఘించి కోత్వాలి పోలీసు స్టేషనుకు విద్యార్థులు రావడాన్ని పోలీసులు నిరోధించడం కోసం ఈ పని చేశారు.

గుణాజిల్లా ఛాదవట్టణమైన గుణాలోను విద్యార్థులు ప్రదర్శనాలు జరిపారు. విద్యార్థులు పూరేగింపుగా ఒక బాలికా పాటశాల వైపు—బాలికలను ప్రదర్శనలో చేరడానికి ఒత్తిడి చేయడంకోసం వెళ్తుతుండగా పోలీసులు అడ్డు తగిలారు. విద్యార్థులు అక్కడి నుంచి చెదరిపోయినప్పటికీ సమీపంలోని బొంబాయి—అగ్రా రోడ్డులో వచ్చిపోయే బండ్లపై రాళ్లురువ్వడం ప్రారంభించారట.

ఉజ్జయినీలో వారంపాటు విద్యాసంస్థలు బంద్

ఈ కల్లోలానికంతా మూలస్థానమైన ఉజ్జయినిలో ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. నిన్న మధ్యాహ్నంతో ముగిసిన కర్ఫ్యూ ఉత్తరువులు నుంచి నేటి ఉదయంవరకు పొడిగింపబడ్డాయి. సమీపంలోని ఇండోర్ నగరంలో దుర్ఘటనలు జరుగుతున్నాయి గనుక కర్ఫ్యూ ఉత్తరువులు పొడిగించబడ్డాయని జిల్లా మేజిస్ట్రేటు వివరించాడు.

ఉజ్జయినిలో విద్యాసంస్థలు వారంవరకు మూసివేయబడుతాయి.

ఉజ్జయినీలో ఇంతవరకు 28మంది విద్యార్థులు అరెస్టు చేయబడ్డారు.

రాయిపూర్‌లో విద్యార్థుల ప్రదర్శనం

రాష్ట్రమంతటా జరుగుతున్న విద్యార్థుల అల్లర్లతో సంబంధం లేనప్పటికీ నిన్న రాయిపూర్ వ్యవసాయ కళాశాల విద్యార్థులు అమెరికన్ పద్ధతి విద్యావిధానాన్ని పరీక్ష పద్ధతిని రద్దు చేయాలని కోరుతూ ప్రదర్శనాలు జరిపారు. రాయిపూర్ పట్టణంలోను కళాశాల ఆవరణలోను నిషేధాజ్ఞలు విధించబడ్డాయి. కళాశాల ఈ సెషన్ పూర్తిగా మూసివేయబడింది.

రాతియా, శివపురి మొదలయిన పట్టణాలు ప్రశాంతంగా ఉంటున్నాయి.

ముఖ్యమంత్రి మిశ్ర ఆందోళన

నిన్న ఉదయం మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ డి. పి. మిశ్ర రాష్ట్ర శాసన సభలో ఒక నిరాశ తీర్మానంపై ప్రకటనచేస్తూ, నిన్నటి ఉదయంనుంచి గ్వాలియర్‌లో తీవ్రతరమవుతున్న పరిస్థితిని ప్రస్తావించి, ఇది ఇతర పట్టణాలకుకూడా విస్తరించవచ్చునని అన్నారు.

స్థానిక 'కార్యాచరణ సమితి' ఈఉద్రిక్త పరిస్థితిని రెచ్చగొడుతున్నదని—బుధ, గురువారాలఅల్లర్లలో 125మంది పోలీసులు, 12 మంది విద్యార్థులు, 144 మంది ఇతరులు గాయపడ్డారని, పోలీసు కాల్పులవల్ల ఒకరు మరణించారని అన్నారు.

పోలీసులకు, విద్యార్థులకు మధ్య కలిగిన అపోహవల్ల గ్వాలియర్‌లో అల్లర్లు జరిగాయని ముఖ్యమంత్రి అన్నారు.

"మా బలం తగ్గలేదు"

విశాఖ, శ్రీకాకుళం జిల్లాల పరిస్థితిపై ముఖ్యమంత్రి ప్రకటన

విజయవాడ, సెప్టెంబరు 17: విశాఖ, శ్రీకాకుళం జిల్లాలలో తమవర్గం యొక్క బలం ఏమీ తగ్గలేదని యింకా అధికం అవుతున్న మాచనలు కనిపిస్తున్నాయని యీ రాత్రి హైదరాబాద్‌వెడుతూ శ్రీకాసు బ్రహ్మానందరెడ్డి ఆంధ్రపత్రిక ప్రతినిధితో ఇక్కడ చెప్పారు.

"నిన్నటి పరిణామం కొద్ది 10 రోజులలో తెలిసిపోతుందని యీలోగా అనేక వదంతులు ప్రచారంలోకి వస్తాయని అని నమ్మవద్దనిఅంటూ ఇకనాలుగురోజులపోతే బ్రహ్మానందరెడ్డి మారిపోయాడనికూడా వదంతులు లేవదీస్తారు" అనిఆయన వలోక్తిగా అన్నారు.

సయోధ్య ఎందుకు? ముఖ్యమంత్రి ప్రశ్న

కాకినాడ, సెప్టెంబరు 17: రాష్ట్రంలో పరిపాలన అంతా సవ్యంగా జరుగుతున్న సమయంలో ఆంధ్రప్రదేశ్ సుస్థిరత్వానికి భంగం కలుగజేయటంకోసం పైనుంచి కొందరు పిడుగులా వచ్చిపడ్డారని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడు అన్నారు.

రామచంద్రపురంలో కొత్త కళాశాల ప్రారంభోత్సవం సభలో శ్రీ బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ ఈ 'సయోధ్య' అనేది ఎందుకు? అని ప్రశ్నించారు. తనకు యిష్టం లేనివారిని పడగొట్టవచ్చునని ఏవ్యక్తి అయినా భావించినట్లయితే అది కేవలం భ్రమ కాగలదని, తాము ఎవరినీ క్రిందకు దించివేయనని హామీనిస్తున్నానని ఆయన తెలిపారు.(స్వ.వి.)

తూటా దెబ్బతో ఒకని మృతి

కర్నూలు, సెప్టెంబర్ 17: తూటా దెబ్బ తగిలిన గొల్ల నాగన్న అనే వ్యక్తి మొన్న మరణించాడు.

నంద్యాల, కర్నూలు, ఆదోని పట్టణాలకు చెందిన హోంగారు లు "కాల్స్" సమీపంలో మకాం చేసి రైఫిల్ ప్రయోగంలో శిక్షణ పొందు తుండే వారు. వీరు రైఫిల్ కాల్పులు జరుపుతున్న స్థలానికి ఒక మైలు దూరంలో తూటా దెబ్బ తగిలిన గొల్ల నాగన్న పడివుండే వాడట. నాగన్నను కొందరు గ్రామస్థులు హోంగార్డుల శిబిరానికి తెచ్చారట. ఆతరువాత కాల్పులుండి వ్యాసులలో హుస్సేనా పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తెస్తుండగా నాగన్న మరణించాడు.

డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటు శ్రీ అబ్దుల్ సత్తార్ దర్యాప్తు జరుపు తున్నారు. (స్వ.వి)

ప్రయాణికుని నుండి పంచలోహవిగ్రహాల స్వాధీనం

మద్రాస్, సెప్టెంబరు 17: సెంట్రల్ రైల్వే పోలీసులు ఇవాళ ఉదయం బొంబాయి మెయిల్లో దిగిన ఒక ప్రయాణికుని నుండి శ్రీదేవి, భూదేవి పంచలోహ విగ్రహాలను స్వాధీనం చేసుకుని దర్యాప్తుకు లోబడి వానిని కస్టడీలో వుంచినట్లు తెలుస్తోంది. ఈ ప్రయాణికునిది కడపనీ, పేరు తయకాలి నాగిరెడ్డి అని కూడా తెలిసింది. ఈ విగ్రహాలు తనవద్దకు ఎల్లా వచ్చిందీ సరియైన సమాధానం రానందున పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

శ్రీ ఎస్. వెంకట్రావు నాయుడు మృతి

హైదరాబాద్, సెప్టెంబరు 17: హోమ్నిస్టు, శ్రీ అంబాప్రసాద్ జ్యేష్ఠ సోదరుడు (శ్రీ ఎస్. వెంకటరావు నాయుడు 70 వ ఏట ఈ నెల 15 వ తేదీన స్వర్గస్థులైనారు. వీరు హిందూస్తానీ సంగీత విద్వాంసులు.

వియత్నామ్‌లో శాంతికి ఆసియాదేశాల సమావేశం

తాయ్‌లాండ్ ప్రభృతి దేశాల ప్రతిపాదన

అవాస్తవికమైనదని థాంట్ వ్యాఖ్య

సమితి కార్యాలయం, సెప్టెంబరు 20: వియత్నాంలో శాంతి సాధనకు ఆసియాదేశాల సమావేశం కావాలన్న ప్రతిపాదన ప్రశంసనీయమే అయినా, ఆ ప్రతిపాదన చేసిన దేశాలు విశ్వసించే ఆదర్శాలను బట్టి అది అవాస్తవికమైనట్టిదని సమితి ప్రధానకార్యదర్శి ఉథాంట్ అన్నారు.

ఫిలిప్పీన్, తాయ్‌లాండ్, మలేషియా ఇటువంటి ఆసియాదేశాల సమావేశాన్ని సూచించిన సంగతీ, భారతదేశం అందుకు వైముఖ్యం తెలిపిన సంగతీ తెలిసిందే.

శ్రీ థాంట్ నిన్న పత్రికా గోష్ఠిలో ఈ విషయమై ప్రశ్నలకు ప్రత్యుత్తరమిస్తూ ఇంకా ఇట్లా అన్నారు: ఒక తగాదాలో రాజీగాని, మధ్యవర్తిత్వంగానీ చేయగోరేవారు తగాదా పడుతున్న రెండువర్గాల వారి విశ్వాసానికి పాత్రులై వుండాలి. అట్లా లేనప్పుడు వారి ప్రయత్నం ఫలించడం కష్టం. రెండు ఆదర్శాల మధ్య తగాదాల మధ్యవర్తిత్వానికి వాటిలో ఒక ఆదర్శానికి చెందిన వారు పూనుకోవటం వల్ల ప్రయోజనం వుండదు. ఉదాహరణకు అమెరికా, క్యూబాల మధ్య దక్షిణఅమెరికా దేశాలే వైనా మధ్యవర్తిత్వం జరపదలిస్తే ఎట్లా వుంటుందో ఆలోచించండి.

ఏమైనా వియత్నామ్ సమస్యను శాంతి యుతంగా పరిష్కరించడానికి అర్థయుక్తంగా తోడ్పడదలిచినందుకు ఆ దేశాలకు నా మనః పూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నాను. కాని రాజకీయాల దృష్ట్యా ఈ ప్రతిపాదన వాస్తవికమైనట్టిదని నేను తలచజాలను.

అమెరికా విమానాల పొరపాటు

అమెరికా విమానాలు ఈ వెలలో రెండు సార్లు చైనా మీదికి పోనటం పొరపాటున జరిగి వుండవచ్చునని, అందుకు విచారిస్తున్నామనీ అమెరికా నిన్న ప్రకటించింది.

అయితే అవి చైనా గ్రామాలపై దాడి జరిపినవనేది అబద్ధమని స్పష్టం చేసింది.

విదేశాంగశాఖ ప్రతినిధి ఈ విషయం చెల్లడిస్తూ, అమెరికా విమానాలు ఎన్ని, చైనా ఆకాశ పరిధిలో ఎంతదూరం వెళ్లి, ఎంత సేపు ఎగిరినవో తాము చెప్పజాలమన్నారు.

ఈ నెల 9, 19 తేదీలలో అమెరికా విమానాలు చైనా ఆకాశ పరిధిలోకి చొచ్చుకు వచ్చి, గ్రామాలపై దాడులుజరిపినట్లు చైనా ఆరోపించి వుంది.

అమెరికా విమానాలు ఇట్లా చైనా ప్రాంతంపై ఇటీవల చాలాసార్లు దాడులు జరిపాయని నిన్న ఉత్తరవియత్నాంకూడా ఆరోపించింది. అమెరికా విమానాలను ఎదుర్కొని తరిమివేయటంలో చైనా సైనికులు చూపుతున్న అప్రమత్తతనూ సాహసపరాక్రమాలను ఉ.వియత్నామ్ సైనిక పత్రిక ప్రశంసించింది.

అమెరికా బాంబులచే అమెరికన్లకే నష్టాలు

దక్షిణవియత్నామ్‌లో మొన్న మూడు సంఘటనలలో అమెరికన్ బాంబులకూ, శతఘ్నులకూ గురిఅయి అమెరికన్ సైనికులే 6 గురు మృతి చెందటం, 23 మంది గాయపడటం జరిగింది. ఈ సంఘటనలు ఎట్లా జరిగినవో అమెరికన్ సైనికాధికారులు దర్యాప్తు

అనంతపురం జిల్లాలో గ్రామపరిస్థితులు

ముఖ్యమంత్రితో చర్చలకు హైదరాబాద్‌కు నాగిరెడ్డి ప్రయాణం

హైదరాబాదు, సెప్టెంబరు 20: అనంతపురం జిల్లాలో వ్యాపించి వున్న గ్రామ పరిస్థితులను ప్రభుత్వ దృష్టికి తెచ్చేందుకు ప్రస్తుతము నిరాహార దీక్ష కొనసాగిస్తున్న అతివాద కమ్యూనిస్టు నాయకుడు శ్రీ తరిమెల నాగిరెడ్డి రేపు ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిని ఇక్కడ సచివాలయంలో కలిసి అనంతపురం పరిస్థితులను గూర్చి చర్చిస్తారు.

నిరసన వ్రతాన్ని వెంటనే విరమించి జరగవలసిన కార్యక్రమాన్ని గూర్చి చర్చించడానికి తమను కలవవలసిందిగా ముఖ్యమంత్రి శ్రీ నాగిరెడ్డికి లేఖ వ్రాశారు.

అనంతపురం నుంచి నిరసన వ్రతము విరమించకుండానే ముఖ్యమంత్రిని కలిసేందుకు హైదరాబాద్ వస్తామని, చర్చల అనంతరం నీవు చేయాలన్న విషయాన్ని ఆలోచిస్తామని కమ్యూనిస్టు నాయకుడు ముఖ్యమంత్రికిఇచ్చిన సమాధానంలో తెలిపారు.

అనంతపురం జిల్లా, కదిరిలో నిరాహార దీక్ష పూనిన శ్రీ నాగిరెడ్డి నేడు ముఖ్యమంత్రిని కలుసుకోబోతున్నారు.

ముఖ్యమంత్రి సందేశాన్ని మొన్న సాయంత్రం పోలీసు సూపరింటెండెంటు శ్రీ నాగిరెడ్డికి అందజేశారు. నిరాహారదీక్షను విరమించకపోయినా శ్రీ నాగిరెడ్డితో చర్చించడానికి ముఖ్యమంత్రి అంగీకరించారు.

శాసనసభ్యులు శ్రీ వజ్రవేలు చెట్టితో కలిసి శ్రీ నాగిరెడ్డి హైదరాబాదుకు బయలుదేరినట్లు అనంతపురం వార్త తెలుపుతోంది.

శ్రీ నాగిరెడ్డి నిరాహారదీక్ష

పంచాయతీ, సహకార సంఘాధ్యక్షుల విజ్ఞప్తి

హైదరాబాద్, సెప్టెంబరు 19: గంజి కేంద్రాలను, సహాయ పనులను ప్రారంభించాలని, తీవనభృతి ఇప్పించాలని, శ్రీ నాగిరెడ్డి కోర్కెలను అంగీకరించాలని కదిరి (తూర్పు) పంచాయితీ సమితి అధ్యక్షుడు శ్రీ పి. వెంకటరెడ్డి, పదకొండు మంది సర్ పంచ్‌లు, ఆరుగురు సహకార సంఘాధ్యక్షులు ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డికి విజ్ఞప్తి చేశారు.

క్షామ పరిస్థితి పట్ల ప్రభుత్వం వారి నిర్లక్ష్య ధోరణికి అసమ్మతిగా, నిరవధికంగా నిరాహారదీక్షను ప్రారంభించిన అతివాద కమ్యూనిస్టు నాయకుడు శ్రీ టి.నాగిరెడ్డిని కదిరి ప్రభుత్వ ఆస్పత్రికి చెందిన డాక్టరు శ్రీరాములు పరీక్షించారు.

నిన్నటితో శ్రీ నాగిరెడ్డి నిరాహార దీక్ష ప్రారంభించి నాలుగవరోజు అవుతుంది. శాసనసభ్యులు శ్రీ వజ్రవేలుచెట్టి, శ్రీ నారాయణ రెడ్డి కదిరి నుండి ఒక సమిష్టి ప్రకటన ద్వారా రాగి పైరు దెబ్బ తిన్నట్లు ప్రకటించారు. వేరు శనగ పైరు బాగా లేదు. కదిరి తాలూకాలో చెరువులు, నీటి వనరులకు అవసరమైనంత నీరు లభించలేదు. అందువలన మాగాణిసాగు సాధ్యంకాదని కూడా వారి ప్రకటన తెలుపుతోంది.

పరిస్థితులు మెరుగు అవుతున్నట్లు ముఖ్యమంత్రి చేసిన ప్రకటనకు వీరు ఆశ్చర్యం వెల్లడించారు. వేలకొలది జనము కదిరి నుండి చిత్తూరులాంటి దూరప్రాంతాలకు వలస పోతున్నారని 50 మందికిపైగా ఆకలివలన మరణించివుండొచ్చని కూడా సమిష్టి ప్రకటనలో వీరు ఆరోపించారు.

న్యూయార్క్ ప్రతిమార్కెట్

న్యూయార్కు, సెప్టెంబర్ 19: డిసెంబర్ వాయిదా ధరలు నేడు ఇలా ఉన్నవి.

ప్రారంభం ధర	రు. 21.85
ముగింపు ధర	రు. 21.65

క్రీడారంగం:

హైదరాబాద్ జూనియర్జట్టు

క్రికెట్ పోటీలకై ఎన్నిక

హైదరాబాద్, సెప్టెం 19: రామచంద్రరావు మెమోరియల్ షీల్డ్‌కై జరిగే ఇంటర్ అసోసియేషన్ జూనియర్ క్రికెట్ టోర్నమెంట్‌కు లక్ష్మణ్ నాయక్ త్వాన హైదరాబాద్ జట్టు ఎన్నికైనది.

ఆంధ్ర—కేరళ జూనియర్ మ్యాచీలో గెలుపొందే జట్టుకు హైదరాబాద్ జట్టుకు సెప్టెంబర్ 22, 23, 24 తేదీలలో సికింద్రాబాద్‌లోని జింఖానా గ్రౌండ్స్‌లో పోటీ జరుగుతుంది.

విజేత ఈ షీల్డును మైసూరు గెలుచుకొంది.

ఈ సంవత్సరం హైదరాబాద్ జట్టుకు క్రింది ఆటగాళ్ళు నిర్ణయమైనారు:

లక్ష్మణ్ (కెప్టెన్), లిన్ ఎడ్వర్డ్స్ (వైస్ కెప్టెన్), కె. ఎస్. ఎన్. మోహంతి, ముంతాజు, కృష్ణమూర్తి, అబ్దుల్ హై, అబ్దుల్ జైనులాబుద్దీన్, నాగేష్, సత్యేంద్రన్, జయంతిలాల్. ఎస్. బి. మోహన్.

రిజర్వులు: గ్రోవ్లాల్, జాన్ తారాచంద్.

రాజధాని టేబుల్ టెన్నిస్: ఖోడైజీ గెలుపు

హైదరాబాదు, సెప్టెంబరు 19: గత రాత్రి యిక్కడ దక్షిణభారత టేబుల్ టెన్నిస్ పోటీలలో సింగిల్స్ పైనలలో బొంబాయి ఆటగాడు ఖోడైజీ, మద్రాసు ఆటగాడు జి. రంగనాయకులుపై 21—12, 21—6, 21—16 పాయింట్లతో గెలుపొందారు.

మరికొన్ని పైనల్సు ఫలితాలు:

పురుషుల డబుల్స్: ఖోడైజీ, సంజయ మెహతా, మీర్ కాశింఅలీ, ఆజం, 19—21, 21—9, 22—20.

జూనియర్స్ సింగిల్స్: సంజయమెహతా: ఎస్. వి. అశోక్ 21—19, 23—25, 21—15, 21—19.

ఐ.ఎఫ్.ఏ. ఫైనల్లో ఈస్ట్‌బెంగాల్

కలకత్తా, సెప్టెంబరు 19: ఐ. ఎస్. ఏ. షీల్డ్ (ఫుట్‌బాల్) టోర్నమెంట్ సెమీ ఫైనల్లో నిరుటి విజేతలు, కలకత్తా లీగ్ చాంపియనులు అయిన ఈస్ట్‌బెంగాల్, ఈస్ట్ రన్ రైల్వేను 2—1 గోలులతో వోడించి ఫైనలు చేరుకుంది. ఆద్యంతం దేహ పులకాంకితంగాసాగినఈమ్యాచీలో మొదటిగోలును ఈస్ట్ రన్ రైల్వే ఆటగాడు పి. కె. బెనర్జీ సహాయంతో మీర్ క

రాజమండ్రి సంఘటనలపై దర్యాప్తుకు ఉత్తరువు

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి వెల్లడి

విజయవాడ, సెప్టెంబర్ 17:

రాజమండ్రిలో జరిగిన సంఘటనలపై జిల్లా కలెక్టరును, డి. ఐ. జి. ని వెంటనే దర్యాప్తుచేసి తనకు నివేదిక దాఖలపరచవలసిందిగా తాము ఉత్తర్వు చేసినట్లు ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి యీ రాత్రి యిక్కడ ఆంధ్రపత్రిక ప్రతినిధితో చెప్పారు.

తూర్పు పశ్చిమ గోదావరిజిల్లాలలో తమ పర్యటన ముగించుకొని శ్రీ బ్రహ్మానందరెడ్డి ఈరాత్రి హైదరాబాదుకు వెళ్లారు.

రాజమండ్రిలో కోట గుమ్మంవద్ద యీనెల 14 వ తేదీన ఒక దుకాణదారునిపై పి. జి. డి. పోలీసులు దౌర్జన్యం చేయటం, దానిపై అఖిలపక్షనాయకులు నిరసన తెలియటం పాటకులకు విదితమే. నివేదికను పరిశీలించి అవసరమైన చర్య తీసుకుంటామని ముఖ్యమంత్రి చెప్పారు.

రైలు స్టేషనులో శ్రీయుతులు కాకాని వెంకటరత్నం, డాక్టర్ టి. పి. ఎస్. చలపతిరావు, జి.ఎస్.రాజు,చెన్నుపాటి శేషగిరిరావు, పి. కోటేశ్వరరావు (జిల్లాపరిషత్తు అధ్యక్షులు) దేవాల బుచ్చిరామయ్య (శ్రీమతి, కలపాల సూర్యప్రకాశరావు (ప్రభృతులు ముఖ్యమంత్రికి స్వాగతం చెప్పి పిడ్కోలు చెప్పారు.

నైరుతి ధర్మల్ విద్యుత్ కేంద్రానికి పరికరాలు సప్లయి చేయడానికి ఒప్పందంపై నైవేలీ లిగ్నైట్ కార్పొరేషన్ డైరెక్టర్ ఎన్. డి. గుప్తా, సోవియట్ వ్యవస్థతరఫున ఎల్. స్టెపనోవ్, టెక్నో ప్రామెక్స్‌పోర్ట్ మాస్కో తరఫున జి. బి. పెర్‌మినోవ్‌లు సంతకాలు చేస్తున్న దృశ్యం.

తమిళనాడు కాంగ్రెస్ సర్వసభ్య సమావేశం

మద్రాసు, సెప్టెంబర్ 20: కాంగ్రెసు సంఘం సర్వసభ్య సమావేశం అక్టోబరు 1న కామరాజ్ కుడిలో జరుగుతుంది. ఆ రోజునే ఉదయం 10—30 లకు కార్యవర్గం సమావేశమవుతుంది.

కనీసవేతనాల నిర్ణయ సంఘం పర్యటన

హైదరాబాదు, సెప్టెంబరు 19: కనీస వేతనాల చట్టం క్రింద ముద్రణ, తదనుబంధ పరిశ్రమలలో పనిచేసే వారికి కనీస మజూరీలను సిఫార్సు చేయటానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు ఏర్పాటు చేసిన కనీస వేతన నిర్ణయ సంఘంవారు సాక్ష్య సేకరణ నిమిత్తం సెప్టెంబరు 21 నుండి 27 వరకు వరంగల్లు, విజయవాడ, తెనాలి, ఏలూరులలో పర్యటిస్తారు.

రేడియో రూరల్ ఫోరమ్ ప్రారంభోత్సవం

కడప, సెప్టెంబర్ 19: పోరుమామిళ్ళ బ్లాకులోని కావలి కుంట్ల గ్రామంలో రేడియో రూరల్ ఫోరమ్‌కు యిటీవల శ్రీ ఎం. ఎస్. ఆర్. కృష్ణరావు ప్రారంభోత్సవం జరిపారు. జిల్లా ప్రజా సంబంధాల అధికారి శ్రీ ఎం. ఎస్. సిద్ధేశ్వర రావు సభకు అధ్యక్షత వహించారు. సర్వోదయ కార్యకర్త శ్రీ రామకృష్ణారెడ్డి ఉపన్యసించారు. శ్రీ సుధాకర్ మూర్తి వందన సమర్పణ చేశారు.

నాటుబాంబు ప్రేలుడు

యశ్వంతరావుపేటలో దుస్సంఘటన: ఒకనిమృతి

హైదరాబాదు, సెప్టెంబరు 19: నెదుకు జిల్లా యశ్వంతరావుపేటలో గతవారం నాటు బాంబు ప్రేలి ఒకవ్యక్తి మరణించినట్లు ఇక్కడికి అలస్యంగా అందిన వర్తమానం తెలుపుతోంది. అడవి ఎలుగులను చంపుటకు బాంబును తయారు చేస్తూ వుండగా ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది.

చైనా,పాకిస్థాన్ లసవాలు:భారత్ సన్నద్ధతపై ప్రధానమంత్రి హామీ

జనరల్ మూసాను గవర్నర్ చేయటంపై ప్రధాని శంక: 'అతివృష్టి అనావృష్టి సంక్షోభాన్ని సమైక్యంగా ఎదుర్కోవాలి'

పాట్నా, సెప్టెంబరు 20: చైనా, పాకిస్థాన్‌ల ముప్పును ఎదుర్కోవటానికి భారత దేశం సన్నద్ధంగా ఉన్నదని ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి స్పష్టం చేశారు.

కీలకప్రాయమైన సత్సంబంధాలు పాకిస్థాన్ గవర్నరుగా పశ్చిమ పాకిస్థాన్ ప్రదాత బలూచిస్థాన్ పదవీ విరమణచేసిన జనరల్ ఎహ్సాన్ మూసాను నియమించటాన్ని బట్టి పాకిస్థాన్ ప్రమాదకర పెంచిందీ లేక తగ్గించిందీ చెప్పటం కష్టమనీ యిక్కడి విలేఖరుల గోష్ఠిలో మాట్లాడుతూ ప్రధానమంత్రి అన్నారు.

కొన్నిరాష్ట్రాలలో తీవ్రమైన దుర్భిక్ష పరిస్థితులు ఏర్పడటం, పరికొన్ని యితర రాష్ట్రాలు వరదదెబ్బకు గురికావటం మూలముగా 1966 వ సంవత్సరం అతికష్టంగా ఉండగలదని తోస్తున్నదనీ ఆమె చెప్పారు.

చేవ్యాప్తంగా కాచవస్తున్న దుర్భిక్షము, లోటుపరిస్థితి, ధరల పెరుగుదల లాంటి స్థితిగతులు, వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ విజయానికి అడ్డురావని ఆమె వ్యక్తంచేశారు.

ఇప్పుడు సర్వసామాన్యమైపోయిన 'బంద్'లు నిరాహారదీక్షలను శ్రీమతి గాంధి ఖండించారు.

సమిలలో చైనా సభ్యదేశంగా ఉండటం కంటె వెలుపల ఉండటమే ఎక్కువ ప్రమాదకరమని ఒకవిలేఖరి ప్రశ్నకు ఆమె జవాబిచ్చారు.

పయత్నాలు సమస్యపై ఒక విలేఖరి అడిగిన ప్రశ్నకు సమాధానంగా, యీ సమస్యను పరిష్కరించటానికి భారతదేశం కొత్త ప్రతిపాదన ఏదీ చేసే ప్రసక్తే లేదనీ, యీ విషయంలో భారతదేశం చేసిన ప్రతిపాదన పట్ల ప్రపంచవ్యాప్తంగా చాలా మంచి అభిప్రాయం కనిపించిందనీ చెప్పారు. భారతదేశం యీ కృషిని యిప్పటికీ కొనసాగిస్తూనే ఉన్నదన్నారు.

వియత్నాంపై బాంబుదాడులను అమెరికా కట్టిపెట్టనంతవరకు, పరిస్థితి బాగుపడదని ఆమె స్పష్టం చేశారు.

ఇంతకుముందు గాంధిపై దాడి ఏర్పాటుచేయబడిన బ్రహ్మోండమైన బహిరంగ సభలో ప్రసంగించినప్పుడు, ఒకమూల అనావృష్టి, మరొకచెంత అతివృష్టితో నానాబీభత్సంగా తయారైన దేశ పరిస్థితిని ప్రస్తావించి ప్రజలు పాకిస్థానీ దురాక్రమణ సమయంలో వెల్లివిరిసిన ఐకమత్యాన్ని తిరిగి ప్రదర్శించే పక్షంలో యీ ప్రతిష్ఠంభనను అధిగమించగలమని ప్రధానమంత్రి చెప్పారు.

ఈ బహిరంగసభకు సమీపాన అంచుల అక్షలమంది జనం వచ్చారు.

కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో దారిద్ర్యం పెరిగిపోయిందని కాంగ్రెస్‌ను విమర్శించేవారు చెపుతున్నారంటూ, స్వాతంత్ర్యం సిద్ధించినప్పటి నుంచీ, దేశం అనేకరంగాల్లో పురోభివృద్ధి సాధించిందనీ, అయితే యీ అభివృద్ధి ఆశించినంతగా లేదని ప్రధాని విశదం చేశారు. ధరలస్థాయిదిగివచ్చేటట్లు చేయటంలో అవరోధాన్నాల దుబారాను అరికట్టటం ద్వారానే విదేశీమారకుల పనియోగాన్ని నిరుత్పాదకరంగా వినియోగించటం (ప్రోత్సహించటంద్వారానూ స్త్రీలు ప్రముఖభూమికను నిర్వహించవచ్చునన్నారు.

భారత విదేశాంగవిధానం జయప్రదమైనట్లు ఆమె పేర్కొన్నారు.

యువజనకాంగ్రెస్‌ను ఏర్పాటుచేసిన లక్ష్యం వెనకేరలేదని యువజన కాంగ్రెస్ సమావేశంలో మాట్లాడుతూ శ్రీమతి గాంధి తెలియజేశారు.

పాకిస్థాన్, చైనాల ప్రమాదాన్ని దీర్ఘకాలిక పైచేదిగా పరిగణించి, ధన వ్యయము, త్యాగాలలో నిమిత్తం లేకుండా యీ పరిస్థితిని పూర్తిగా ఎదుర్కోవటానికి భారతదేశం అయత్నం కావలసి ఉన్నదని రక్షణమంత్రి శ్రీ చౌహాన్, కమాండ్ విద్య సూచిస్తూ, పదాతిదళం శిక్షణపట్ల శాలవర్గ అధికారుల నుద్దేశించి ప్రసంగిస్తూ పేర్కొంటారు.

ఆధునిక పరిస్థితులలో పోరాటంయొక్క స్వరూపమే మారిపోయినప్పటికీ, యుద్ధంలో పదాతిదళాల ప్రధానభూమిక మార్పుచెందలేదని రక్షణమంత్రి వివరించారు.

ప్రాంతీయ అసమానతల్వాలకు తొలగింపు అవశ్యకత

కేంద్రప్రభుత్వ కర్తవ్యం : హైదరాబాద్ గోష్ఠిలో ప్రవీణుల ప్రసంగాలు

హైదరాబాద్, సెప్టెంబరు 20: పల్లె కేంద్రం తమవైపే నవతి తల్లి ప్రేమ మూపుతోందనే భావం ప్రజలకు కలగనివ్వరదని ఒకరు అన్నారు.

శ్రీ సి. నరసింహం తమ ప్రసంగంలో నాల్గవ ప్రణాళికలో పరిశ్రమలకు జరిగిన కేటాయింపులను ఇట్లా విమర్శించారు. పరిశ్రమలకు మొత్తం 3430 కోట్లరూపాయలుకేటాయింపు అయింది. అందులోకేవలం 4 శాతం మాత్రమే రాష్ట్రాలకు కేటాయించబడింది. ఆంధ్రప్రదేశ్ వంటుకు వచ్చింది 2.74 శాతం మాత్రమే. ఈ రాష్ట్రం పారిశ్రామికంగా ఎంతో వెనుకబడివుంది. దీనిని అభివృద్ధిచెందిన ఇతర రాష్ట్రాల స్థాయి కి తీసుకువచ్చేందుకుగాను కేంద్రం ఎక్కువ సొమ్ము కేటాయించేటట్లు చేయాలి. అందుకు భగీరథ ప్రయత్నం చేయవలసివుంది.

ఇంతకుముందు ప్రణాళికలకాలంలో దేశం వ్యవసాయం, జాతీయాదాయంతప్ప మిగతా రంగాలలో చెప్పుకోతగ్గ అభివృద్ధిని సాధించిందని శ్రీ నరసింహం అంకెలతో ఋజువు చేశారు. బజారు పెరుగుదలవల్ల ఈ రెండు రంగాలలో అభివృద్ధి గణనకురాకుండా పోయిందనీ, నాల్గవప్రణాళికలో వంతావ నిరోధానికి కుటుంబ నియంత్రణకూ, వ్యవసాయానికి అత్యధికప్రాధాన్యం ఇవ్వటం సముచితమనీ ఆయన అన్నారు.

ఇతరదేశాల సహాయంపై ఆధారపడటం ఎంతతగ్గితే అంత మంచిదనీ, స్వంత సాధనసంపదను సమకూర్చుకోవటంపైనే మన ప్రణాళికల విజయం ఆధారపడి వుంటుందనీ ఆయన అన్నారు.

నాల్గవప్రణాళికలోకూడా ద్రవ్యోల్బణానికి విదేశద్రవ్యం కటకటకూ దారితీసే అంశాలు నిహితమైవున్నవని ఆయన విమర్శించారు.

ప్రజల ప్రాథమిక అవసరాలను తీర్చే నిమిత్తం గ్రామాల విద్యుద్దీకరణ, మంచినీటి సదుపాయాన్ని విస్తరింపచేసే పథకాలకు ఎక్కువ సొమ్ము కేటాయించడం అవసరమన్నారు.

న్యూయార్క్‌లో శచీన్ చౌధరీ

తొలగింపు అవశ్యకత

న్యూయార్క్, సెప్టెం 20: ఆర్థిక మంత్రి శ్రీ శచీన్ చౌధరీ మాంట్రియల్ జరుగనున్న కామన్వెల్త్ ఆర్థికమంత్రుల సమావేశానికి హాజరయ్యే నిమిత్తం రాత్రి యిక్కడికి వచ్చారు. వాషింగ్టన్‌లో ఏర్పాటైన అంతర్జాతీయ ద్రవ్యనిధి ప్రపంచబ్యాంకు సమావేశాలకు గూడా శ్రీ చౌధరీ హాజరవుతారు.

శ్రీ చౌధరివెంట భారత రిజర్వుబ్యాంకు గవర్నర్ శ్రీ పి. సి. భట్టాచార్య, అర్థికశాఖ ఉద్యోగులు శ్రీ సి. ఎస్. కృష్ణమూర్తి, వి. జి. పటేల్ గూడా యిక్కడికి వచ్చారు.

సింహళం సి. ఐ. డి. కార్యాలయంలో నిర్బంధితుని మృతి

ప్రభుత్వంపై పార్లమెంటులో అవిశ్వాస తీర్మానం

కొలంబో, సెప్టెంబర్ 19: "దోదంపే మొదలాలి కేసు"ను ఆధారంగా సింహళంలో పార్లమెంటు దిగువసభలో ప్రతిపక్షాలవారు డడ్లీ సేనానాయకే ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానాన్ని ప్రతిపాదించారు.

దోదంపె మొదలాలీని పోలీసులు గత ఫిబ్రవరిలో ప్రభుత్వంపై జరిగిన కుట్ర సందర్భంలో దర్యాప్తుకోసం కస్టడీలోకి తీసుకున్నారు. అయితే శ్రీ మొదలాలీ సి. ఐ. డి. కార్యాలయంలో మరణించారు. అతని మరణాన్ని గురించి ఇట్లా చెప్పబడుతున్నది: సి. ఐ. డి. వారి కార్యాలయం నాల్గవ అంతస్థు నుంచి పడి అతను మరణించాడు. శ్రీ మొదలాలీ మరణించిన అనంతరం అది ఆత్మహత్యే అన్నారు. ఇదేవిధంగా ఇంకో వ్యక్తికూడా మరణించడం జరిగింది. ఇదికూడా ఆత్మహత్యే అన్నారు. తర్వాత తిరిగి శవపంచాయతీ కొనసాగింపబడింది. ఆ సందర్భంలో మేజిస్ట్రేటు ఇది హత్య అయి వుండవచ్చునని భావించారు.

అప్పుడు అటార్నీ తన ఉత్తర్వులో మొదట ఇచ్చిన ఆత్మహత్య అన్న తీర్పుకు, తర్వాత 'హత్య' అన్న తీర్పుకు వున్న వైరుధ్యాన్ని ఉదహరించి, మొదలాలీ మృతి విషయంలో పోలీసులకు శౌర్యమైన సంబంధం ఏదో వున్నట్లు అనుమానించడానికి వీలుగా వున్నదని పేర్కొని, ఈ రెండుమృతులను గురించి పూర్తిఅయిన దర్యాప్తు జరిపించవలసిందిగా పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్‌ను కోరారు.

ఇవ్వడు ప్రతిపక్షాలవారు యీ దిగువ సభలో తెచ్చిన అవిశ్వాస తీర్మానంలో మొదలాలీ మరణం ఘోరంగా వున్నదని ఆరోపించారు. మొదలాలీని పోలీసులు పరీక్షచేసిన సందర్భంలో జరిగిన అక్రమాలను గురించి ప్రభుత్వం పట్టించుకొనకపోవడాన్ని గూర్చి ప్రస్తావించారు.

గోదావరి బరాజ్ కు శంకుస్థాపన ఈ ఏడే: ఉక్కుఫ్యాక్టరీ ఉత్సాహం

ముఖ్యమంత్రి హామీ: ఐకమత్యంగా పనిచేస్తే ఇవి సాధ్యమని హెచ్చరిక

(స్వకీయ విలేఖరి) కాకినాడ, సెప్టెంబర్ 17:

గోదావరి బరాజ్‌కు ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి ఈ ఏడాదిలోనే శంకుస్థాపన చేస్తారని, విశాఖ ఉక్కు కర్మాగారం ఆలస్యంగానైనా రాక తప్పదని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడు చెప్పారు. అయితే మనం అంతా సమైక్యంగా వుంటేనే ఇవన్నీ సాధ్యమని ఆయన అన్నారు.

రామచంద్రపురంలో పి. ఎస్. ఎం. కళాశాలకు శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రారంభోత్సవంచేస్తూ, బరాజ్ నిర్మాణం పనియందలి రైతులు సహకరించాలని విజ్ఞప్తిచేశారు.

ఉక్కు కర్మాగారం ఆలస్యంగానైనా విశాఖపట్నంలో వెలకొనగలదన్న విశ్వాసాన్ని ఆయన వ్యక్తంచేశారు. ఈ విషయంలో అభ్యంతరాలు తనకు మద్దతు ఇస్తున్నందుకు ఎంతో సంతోషంగా ఉన్నదన్నారు.

రాయలసీమ క్షామపీడితాలు, పోరాటం ప్రాజెక్టు, కోల్లేరు పథకం మొదలైన వాటిని అమలుజరుపబోతున్నామని, మనం అంతా సమైక్యంగా ఉంటేనే ఇవన్నీ నెరవేరుతాయని ఆయన చెప్పారు.

క్రమశిక్షణతో మెలగడంలో విద్యార్థులను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలనీ, ఇతర కార్యకలాపాలు ఉన్నప్పటికీ నిర్బంధపట్లు పాలు ఎక్కువ శ్రద్ధచూపాలని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఉద్బోధించారు.

యోగ్యత ఉన్నప్పుడు ఈ సమాజంలో వ్యక్తి అయినా తనకాళ్ళపై తాను నిలబడగలడని ఆయన చెప్పారు. విద్యార్థులు సామర్థ్యాన్ని పెంపొందించుకొనాలని ఆయన సూచించారు.

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికోసం తాను శాయశక్తులా కృషిచేస్తున్నానని, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందితే భారతదేశం మొత్తం మీద ప్రయోజనం పొందగలదని అంతా ప్రజల అభిమతం సహకారంపై ఆధారపడి ఉందని ప్రజల అభిమతానికి విరుద్ధంగా వ్యవహరించడం ప్రమాదానికి ఎదురీదడం ప్రగతికి అవరోధం కల్గించడమేనని ఆయన అన్నారు.

ఈ సమావేశానికి శ్రీ తోట రామస్వామి అధ్యక్షత వహించారు.

ముఖ్యమంత్రి తన ప్రసంగంలో ఇలా అన్నారు: "రామచంద్రపురం ఎడ్యుకేషన్ సొసైటీ వారు యీ అవకాశం యిచ్చినందుకు ఎంతో కృతజ్ఞుడిని. ఈ సొసైటీ అవిరళకృషివల్లనే ఈ కళాశాల ఆవిర్భవించింది. రాష్ట్రంలోని పోలీసు కళాశాలకు కూడా ఒక దిశగా మీరు అడ్డంకులు [illegible] పనిచేశారు. రామచంద్రపురం లాంటి [illegible] ప్రతి విషయంలోను అగ్రస్థానంలోఉంటోంది. ఉమ్మడి రాష్ట్రంలోకూడా రామచంద్రపురం లాగా [illegible] పురం లాలూకా పెద్ద మొత్తంలో [illegible] చెల్లింపేది. భవిష్యత్తులో పెద్దాపురంలో [illegible] శాల పట్టివస్త్రాలకి దీనిస్థాయి తగదని [illegible] స్తున్నాను. 200 స్థానాలు పెరిగి కనీసం 500 [illegible] డమే, ఈ కళాశాలకు మంచి భవిష్యత్తు ఉన్నదని తేలుతోంది. శాసన సభ్యులతోఉన్నారు శ్రీ వి. సత్యనారాయణమూర్తి చైతన్యం కల్గిన వ్యక్తి. బహుత్తరలక్ష్యాలను సాధించడంలో మేటి. ఈ ఏడాది ప్రత్యర్థులను వోడించడంలో ఆయన తన శక్తిసామర్థ్యాలను చూపించగలరు. ఈ ఏడాది రాష్ట్రంలో ఒక స్త్రీల కళాశాలతోపాటు 11 కొత్త కళాశాలలు ఏర్పడ్డాయి.

"ఈ లోకంలో మంత్రులంటే అంత గౌరవంలేదు. పేదరికంతో క్రుంగిపోతున్న ప్రజలకు ఆహారం, వసతి, ఉపాధి కల్పించడంలో మనం ఎంతవరకు కృషిచేశామన్న విషయంపైనే అంతా ఆధారపడి ఉంది. వచ్చే పది సంవత్సరాలు మనకు పరీక్షాకాలం. దీనిని మనం ఎదుర్కొనాలి. మనలో ఏదైనా లోపాలు ఉన్నట్లయితే వాటిని పరిదిద్దుకొనాలి.

ప్రజావాక్యం ముందు మనం తల ఒగ్గవలసిందే. పెద్దలు తగవులకు అవకాశం యిచ్చినట్లయితే వారు మన రాష్ట్రానికే తీరని, అన్యాయం చేస్తున్నారన్నమాట."

అంతకుముందు ముఖ్యమంత్రిని అందంగా అలంకరించిన రథంపై రామచంద్రపురం ట్రావెల్స్ బంగారామంతి కళాశాల ఆవరణకు వూరేగింపుగా తీసుకొనివెళ్లారు. ఈ రథానికి 58 ఎద్దులను పూన్చారు.

సభావేదికపై జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఎస్. ఆర్. వి. వి. కృష్ణంరాజు, శాసన సభ్యులు ఎస్. గణేశ్వరరావు, శ్రీ ఎస్. సత్యనారాయణరావు, శ్రీ దంటు భాస్కరరావు, శాసన పరిషత్ సభ్యుడు శ్రీ ఆర్. రామలింగరాజు, శ్రీ క్రొవ్విడి లింగరాజు, శ్రీ పట్టి కూటి పట్టాభిరామన్న, శ్రీ గాడేపల్లి సత్యనారాయణమూర్తి, శ్రీ పి. రామిరెడ్డి, శ్రీ రాజారావు, శ్రీ ఏలేటి సత్యనారాయణమూర్తి మొదలైనవారు ఆసీనులయ్యారు.

రామచంద్రపురం సాంఘిక సంక్షేమ బాల, బాలికల వసతి గృహం తరుపున శ్రీ బి. అప్పారావు [illegible] ఉద్యోగుల తరపున శ్రీ పి. వి. [illegible] ముఖ్యమంత్రికి సన్మానాలు [illegible]

[illegible] అధ్యక్షులు శ్రీ ఎస్. ఆర్. వి. వి. కృష్ణంరాజు ఆధ్వర్యంలో [illegible] ప్రసంగించారు. [illegible] రామస్వామి తన ప్రసంగంలో [illegible] సత్యనారాయణమూర్తి కృషిని [illegible] ప్రశంసించారు. విద్యార్థుల క్రమశిక్షణతో [illegible] ఆయన ఉద్బోధించారు. నిధులు [illegible] శ్రీ వి. సత్యనారాయణమూర్తి చైతన్యం లభ్యం కానివి ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్షలు [illegible] విద్యాభోధన జరపాలని ప్రభుత్వం [illegible] ప్రయత్నిస్తోందన్నారు.

శ్రీ దంటు భాస్కరరావు, శ్రీ జి. సత్యనారాయణమూర్తిగార్లు కూడా ప్రసంగించారు.





చైనా హానోయ్ రైలుమార్గం ధ్వంసం

సైగాన్, సెప్టెంబరు 20:

అమెరికా విమానాలు నిన్న చైనానుంచి హానోయ్‌కెగల రైలుమార్గం ధ్వంసం అయేటట్లుగా బాంబులు వేశాయి.

ఒక రైలునుంచి బాగులు మంటలు ఎగయటం కనిపించిందనీ చాలా ప్రేలుళ్ళు సంభవించినవనీ, మార్గం పనికి రాకుండా పోయివుంటుందనీ విమానచోదకులు వెనక్కి వచ్చిన తర్వాత చెప్పారు.

దక్షిణ రైల్వే

రిజర్వేషన్ వసతులు

ఒకటవ తరగతి ప్రయాణీకులు ప్రస్తుతము 20 దినములకు ముందుగా తమ సీట్లు రిజర్వు చేసికొనుచున్నారు. తేది 1—11—66 నుండి, తాత్కాలిక యేర్పాటుగా, యీ కాలవ్యవధిని 30 దినములకు పెంచుచున్నారు. ఈ 30 దినముల కాలములో ప్రయాణ దినము చేరదు.

చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు.



డిస్ట్రిబ్యూటర్లు: మద్రాసు రాష్ట్రమునకు: ఓరియంట్ డిస్ట్రిబ్యూటర్స్, 26, ఎఱబాలు చెట్టి వీధి, మద్రాసు-1, ఫోన్: 23615 & 24906. బ్రాంచ్: 143, [illegible] వీధి, మధురై ఫోన్: 5906. కేరళకు బ్రాంచ్: మహాత్మా గాంధీరోడ్, ఎర్నాకులం. మైసూరు & గోవా: హిందుస్థాన్ ఫిల్మ్స్ లిమిటెడ్, కెంపగౌడా రోడ్, బెంగుళూరు — 9. ఫోన్: 70272; తెలంగాణా (ఆంధ్ర) బ్రాంచ్: 4-3-339, సుల్తాన్ బజార్, హైదరాబాదు ఫోన్: 43458 మరియు లోగర ఆంధ్ర బ్రాంచ్: రాంగోపాల్ వీధి, విజయవాడ ఫోన్: 2691.

గంటల పంచాంగం

శ్రీ పరాభవ సం॥ భాద్రపద శుక్లపక్షము
1966 సెప్టెంబరు 21 బుధవారం
శు॥ సప్తమి ఉ. 7—50; జ్యేష్ఠ న. 11-2; వర్జ్యం సా. 7—23 ల 9—3 కు.
శు॥ అష్టమి సెప్టెంబరు 22 గురువారం
శు॥ అష్టమి ప. 8—9; మూల ప.12—6; వర్జ్యం ప.10—25 ల 12—6 కు; వర్జ్యం రా. 10-22 ల 12—5 కు.

ఆంధ్రపత్రిక
ఒరులేయవి యొనరించిన
పరవర యప్రియము! తనపంబునకగు దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మపథములకెల్లన్
(మహాభారతము)
శ్రీ పరాభవ సం॥ భాద్రపద శుక్లపక్షము
బుధవారం

రిజర్వు బ్యాంకు నివేదిక

రిజర్వు బ్యాంకు వారు 1965-66 సంవత్సరం తాలూకు ఆర్థిక పరిస్థితి నివేదికను ప్రకటించారు. దేశంలో అతిప్రధానమైన ఆర్థికసంస్థ రిజర్వుబ్యాంకు గనుక వారి ఈ వార్షికనివేదిక అత్యంతము ప్రధానమైంది. అందుచేత అంత పాటించి పరిశీలించ వలసింది.

ఈ నివేదికలో ముఖ్యంగా ఒక్క విషయం చెప్పబడివుంది. దేశంలో ద్రవ్యోల్బణం అధికంగాఉంది. దానినిఅరికట్టకపోతే ఎన్ని ప్రణాళికలు వేసుకున్నా లాభంలేదు. కాబట్టి ఇప్పుడు ఎటువంటి ప్రణాళిక వేసుకున్నప్పటికీ అది ఆ ద్రవ్యోల్బణాన్ని అరికట్టేదిగాను, అభివృద్ధియొక్క ఫలితాలను ప్రజలకు దక్కేట్లు చేసేదిగానుచూచుకోవలసివుంది.

ద్రవ్యోల్బణంయొక్క ప్రథమ లక్షణం ధరలు పెరగడం. ఆ ధరలు మనదేశంలో ప్రణాళిక ప్రణాళికకు అధికం అవుతున్నాయి. ఎన్ని ప్రయత్నాలు చేసినా అదుపులోనికి రావడంలేదు. రూపాయి విలువ తగ్గింపువలన విదేశీపు సరుకుల అవసరంతో నిమిత్తం లేకుండా తయారయ్యే, లేక ఉత్పత్తి అయ్యే వస్తు జాతంయొక్క ధరలు పెరగవన్నారు గాని, అది నిజంకాలేదు. స్వదేశీ వస్తువుల ధరలుగూడా పెరిగిపోతూనే వున్నాయి. ఇందుకు ఆ సరుకు అవసరాలకు తగినట్లు సరఫరా కాకపోవడం ఒక కారణం; రెండో కారణం ద్రవ్యోల్బణం. సరుకు తక్కువ, డబ్బు ఎక్కువ అన్న రెండు విషయాలు అనలు ద్రవ్యోల్బణంలో భాగాలే.

అంతేగాక ధరలు పెరగడానికి ఇంకో కారణంకూడా వుంది. సరుకు తగినంతగా లభ్యం అవుతున్నా, ఆ సరుకుకు నిర్ణయింపబడిన ధర ప్రజలకు అందుబాటులో లేకపోవడం. ఈ పరిస్థితి ఏర్పడినప్పుడు ద్రవ్యోల్బణంయొక్క లక్షణం ఒక విచిత్రరూపాన్ని ధరిస్తుంది. ఆ పరిస్థితిలో ప్రజల చేతుల్లో డబ్బుకు లోటు వుండదు. దేశంలో సరుకూ లోటు వుండదు. కాని కృత్రిమంగా నిర్ణయింపబడిన ధరలకు కొరగాని సరుకు దొరకదు. ఈ పరిస్థితి ఒకప్పుడు అమెరికాలో ఏర్పడింది. అయితే మనం ఇంకా ఆ స్థితిలోకి రాలేదు. మనం జాగ్రత్తలు ఉత్పత్తిని, పంటల ఉత్పత్తి అధికం చేసుకొని, సరుకును అదుపులోనికి తీసుకురావలసిన స్థితిలో మాత్రమే వున్నాము.

ఈ పరిస్థితిదృష్ట్యా ప్రణాళికల పద్ధతిని గురించి రిజర్వు బ్యాంకు ఇచ్చిన సలహాలను సూచనలను ఆలోచించవలసివుంటుంది. రిజర్వు బ్యాంకువారు మన తాహత్తునకుమించిన ఆలోచనలు చేయవద్దం టున్నారు. విదేశీద్రవ్యం సహాయం సంగతి ఇంకా స్పష్టంగా తేలలేదు. విడి రుణాలు లభించే అవకాశం వున్నా, ఈ రుణాలను ఇస్తున్నకొన్ని కొన్ని దేశాలు, యీ యిత్తాలలో కొంత భాగంతో తమ దగ్గర తీసుకొనివున్న పాత రుణాలను తీర్చాలంటున్నారు. ప్రపంచ బ్యాంకు పూనుకొని ఒత్తిడి చేస్తేనగాని ముందుకు వచ్చి సహాయం చేయని దేశాలు కొన్నివున్నాయి. పోతే ఇప్పుడు ప్రపంచ బ్యాంకువారు కూడా, వర్ధమాన దేశాలకు విదేశీ సహాయం పెద్దఎత్తున లభించడం విషయంలో కొంత నిరాశను ప్రకటిస్తున్నారు.

భారతదేశం ఆర్థికపరిస్థితి ఈ విధంగావున్నది గనుకనే, అందు బాటులోవున్న ద్రవ్యాధారాలతో అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించడానికి ప్రయత్నించాలని, దుబారాను తగ్గించాలని, ఉత్పత్తిని పెంచని పథకాలను వాయిదావేయాలని రిజర్వు బ్యాంకువారు సూచించారు. అంతేగాక విదేశీద్రవ్యపు చిక్కులనుగూర్చి ప్రస్తావించి, ఆ విదేశీ ద్రవ్యంమీద అధికంగా ఆధారపడుతూ వుండటం అన్న విషయం మూలంగా ప్రణాళికా కార్యక్రమాలు ఏమి అవుతాయో అన్న సంశయస్థితి కూడా ఏర్పడుతున్నదని పేర్కొన్నారు. ఈ పరిస్థితినుంచి ఒక మార్గాంతరాన్ని సూచిస్తూ, సాలుసరి కేటాయింపులను క్రమబద్ధం చేయడం అవసరమని సిఫార్సు చేశారు. అన్నింటికంటే మించి వస్తూత్పత్తిని అధికంచేసే పథకాలకు ప్రాధాన్యం ఇవ్వాలని, దీర్ఘకాలంపట్టే పథకాలజోలికి పోరాదని అన్నారు.

ఈ దృష్ట్యా చూస్తే ప్రణాళికాసంఘంవారేమీ, ప్రభుత్వంవారేమీ వారి వారి ఆలోచనలలో కొంత మార్పును తెచ్చిపెట్టుకోవలసి వుంటుంది. ప్రణాళిక విషయంలో పెట్టుబడినీ గురించిన వివాదమేగాని, మనం ఎంత పెట్టుబడిని వినియోగించగలము, ఎంత పెట్టుబడిని సార్థకంగా వినియోగించగల తాహత్తు మనకు వున్నది అన్న ఆలోచన జరగడంలేదు. అందు మూలంగా అనావశ్యక పథకాలు వేయడము, అవాస్తవిక పరిస్థితులు కల్పన చేసుకోవడము జరుగుతున్నది. ఫలితం దేశంలో ఏ యే అభివృద్ధులను ముందు సాధించవలసి వున్నదో, ఆయా అభివృద్ధులను ముందు సాధించలేకపోవడంవలన దేశంలో విపరీతమైన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీలో కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళికమీద జరుగుతున్న చర్చలను గమనించినా, అభివృద్ధిని గురించిన ఆలోచనలలో వున్న అవ్యవస్థ ఎట్టిదో స్పష్టంగా తెలిసివస్తుంది. ఇప్పుడు యీ పరిస్థితిని, యీ ఆలోచనా ధారను చక్కబెట్టుకోనిపక్షంలో దేశానికి ఇంతటిలో మోక్షం అన్నది వుండదు.

ఇందిరాగాంధీ

హైదరాబాద్ సెప్టెంబరు 20 ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి సెప్టెంబరు 22 న లేదిక కొండా జిల్లాలో పర్యటన కేరంగుట నిమాత్రాక్షరులలో ఉదయం 11—15 గంటల నుంచి 12 గంటలవరకు షంటారు.

అధునాతన సమాజంలో
విశ్వవిద్యాలయాలబాధ్యత

[సమాజంలో ఎన్నో మార్పులు వస్తున్నాయి. ఆర్థిక వ్యవస్థలో విప్లవం వస్తున్నది. ఈ పరిస్థితులలో సమాజం పట్ల విశ్వవిద్యాలయాలయొక్క బాధ్యతలు ఏమిటి? వయోజనవిద్య ఎట్లా కొనసాగవలసి వుంటుంది. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయాలు చేయగల్గింది, చేయవలసింది-ఏమిటి? ఇటువంటి విషయాలు మన విశ్వవిద్యాలయాలకు ఇంకా సరిగ్గా పట్టలేదు. కాని సమాజంలో విశ్వవిద్యాలయాలు నడుచుకోవలసిన పద్ధతినిగురించి తెలుసుకొనడం అవసరంకాదు. ఈ వ్యాసం ఆ పద్ధతిని చెబుతుంది. దీనిని వ్రాసిన పండితుడు మాంచెస్టర్ విశ్వవిద్యాలయంలో వయోజన విద్యావిభాగం ఆచార్యులుగా వుంటున్నారు.]

విశ్వ విద్యాలయాలు పెరుగుతున్నవి. విస్తరణ చెందుతున్నాయి. ఇది అంతా త్వరిత గతిని జరిగిపోతోంది. అదేవిధంగా సమాజంలో యీ విశ్వవిద్యాలయముల బాధ్యతలు కూడా పెరుగుతున్నాయి. బ్రిటన్‌లో మాంచెస్టర్ విశ్వవిద్యాలయంలో ఇటీవల ఒక సర్వే జరిగింది. దానిని బట్టి తేలిన విషయం ఇది; 1964—65 లో యీ విశ్వవిద్యాలయం లో 100 శాఖలు వున్నాయి. వానిలో దాదాపు 90 శాఖలు విశ్వవిద్యాలయం గోడలను దాటి, ఎల్లలను దాటి, తమ బాధ్యతలను నిర్వహిస్తూ వున్నాయి. అనగా సమాజంలో సన్నిహిత సంబంధంకల్గి, ఆసమాజంలో తన ధర్మం ఏమిటో భూమిక ఏమిటో దానిని నిర్వహిస్తూ వున్నాయి. ఈ విశ్వవిద్యాలయంలో దాదాపు 1600 మంది దాకా అధ్యాపకులు వున్నారు. ఇప్పుడు పైన పేర్కొన్న పద్ధతి కార్యకలాపంలో పాల్గొంటున్న వారు ఈ మొత్తము మందిలో 98 శాతం అధ్యాపకులు ఈ 98 శాఖలలోను పని చేస్తున్నారు. 325 కోర్సులలో విద్యాబోధనం జరుపుతున్నారు. ఈ కోర్సులను యీ విశ్వవిద్యాలయమే నిర్వహిస్తున్నది. అధ్యాపకులను నియోగిస్తున్నది. స్థానిక ప్రభుత్వానికి, జాతీయ ప్రభుత్వానికి, పరిశ్రమలకు, వాణిజ్యాలకు, విద్యకు, సమాజ సంక్షేమ కార్యకలాపాలకు ఈ విధంగా తోడుపడుతున్నది.

ఇప్పుడు ఈ రకమైన బయలు చదువులో (Extra Mural Courses) దాదాపు 86.0మంది దాకా విద్యార్థులు విద్యాభ్యాసం జరుపుతున్నారు. విశ్వవిద్యాలయంలోచేరి పూర్తి కాలం విద్యార్థులుగా వుంటున్న వారి సంఖ్య కన్నా వీరి సంఖ్య ఎంతో అధికంగా వుంది. ఈ విశ్వవిద్యాలయం తాలూకు శాఖలు ఇంకా ఇతరమైన కార్యకలాపాలలో కూడా పాల్గొనడం వుంది. అధ్యాపకులు కూడా వ్యక్తిగతంగా విద్యావ్యాపన కార్యకలాపాలలో ఇంకా ఇతరమైన పనులలో పాల్గొంటూ వుంటారు. ఇప్పుడు పైన ఇచ్చిన అంకెలు వేరు. ఇది వేరు. విజ్ఞానికి ఈరకం బయలు కార్యక్రమాలు, కార్యకలాపాలు ఇప్పుడు చెప్పిన వానికంటే అధికంగా వుంటాయి. ఎందుచేతనంటే యీ విశ్వవిద్యాలయం నిర్వహించే కోర్సులలో కొన్ని ముఖ్యంగా కంప్యూటర్, సైన్సు, బోటనీ, మెటలర్జీ, కాస్ట్రేలు శాస్త్రాలకు మొదలైన శాఖలకు చుట్టూవున్న ప్రపంచానికి ఎంతో సంబంధం ఏర్పడింది. అదేవిధంగా బయోలజీ, మేథమేటిక్సు, జాఅలజీ, భవన నిర్మాణం, కెమిస్ట్రీ, ఇంజనీరింగు మొదలైన శాస్త్రాల వ్యాప్తికూడా ఇదే విధంగా విశ్వవిద్యాలయ భిత్తికాతిక్కగా కొనసాగుతూవుంది. వ్యవసాయ ఆర్థిక శాస్త్రము, యాజమాన్య శాస్త్రములో పట్టణము పల్లెల ప్లానింగు మనస్తత్వ శాస్త్రము లాగా మొదలైన శాస్త్రాలకు సంబంధించిన శాఖలు కూడా బయటికి వ్యాప్తి చెందడం వలన మంచి పనులు జరుగుతున్నాయి. ఇవిగాక, యీ విశ్వవిద్యాలయం అస్పృశ్యులను, ఆర్ట్ గ్యాలరీని, మ్యూజియంను కూడా నిర్వహిస్తున్నది.

ఈరకం విశ్వవిద్యాలయాలు మార్పు చెందుతున్నాయంటే, సమాజంలో అవి నిర్వహించవలసివున్న భూమిక అటువంటిదిగా రూపు పొందుతూ వున్నదనే అర్థం. ప్రజా జీవితంలో విశ్వవిద్యాలయాలకు సన్నిహిత మైన సంబంధం అవసరమైన రోజులు ఇప్పుడు వచ్చాయి. పూర్వం యీ విశ్వవిద్యాలయాలు ఇట్లా నడిచేవికావు. క్రైస్తవ మఠాలను పోలివుండేవి. అనాసక్త భావం అధికమై వుండేది. నిర్మాణకారం అప్పుడు ప్రధాన విషయం అయిపోయింది. ఈ విశ్వవిద్యాలయాలు ఆ మఠాల ఒరవడిని పెట్టుకొని ఏర్పడి వుండటమే అందుకు కారణం. బయట ప్రపంచంలో ఈ విశ్వవిద్యాలయాలకు అంత సంబంధం వుండేది. నిన్న మొన్న టివరకు పద్ధతి ఇట్లానే వుంటూ వచ్చింది.

విద్యావ్యాపనం విషయంలో కూడా విశ్వవిద్యాలయాలు ప్రభుత్వం రంగేతరంగానే వుంటూ వచ్చాయి. తాము ఏమిటో, తమ విద్యార్థులు ఏమిటో యీ విశ్వవిద్యాలయాలకు ప్రధానమైన విషయం అయిపోయింది. అది సబబైన విషయం కూడాను. ఈవిద్యార్థులు పాఠశాలల నుంచి నేరుగా డిగ్రీలు పుచ్చుకోడానికి, పరిశోధనలు కొనసాగించడానికి విశ్వవిద్యాలయాలకు వచ్చేవారు. వారితోనే ఆ విశ్వవిద్యాలయాలుకుసరిపోయేది. వారి లోకమే తమ లోకంగా విశ్వవిద్యాలయాలు వుండేవి. బయటి వారికి ఈ విశ్వవిద్యాలయాలలో ఏమి జరుగుతున్నదో కూడా గట్టిగా తెలిసేది కాదు. అయితే ఆ తర్వాత విశ్వవిద్యాలయాలు బయటికి గూడా వ్యాప్తి చెందుతూ రావడం వలన జనాలకు వీటిని గురించి కొంతకు కొంతగా తెలుస్తున్న విధంగా ఏర్పడింది. అప్పుడుకూడా అందరికీ అన్ని విషయాలు తెలిశాయి అనడానికి లేదు. కొద్దిమందికి మాత్రమే అటువంటి అదృష్టం లభ్యమై వచ్చింది. అంతేగాని సమాజం అంతమీద యీ విశ్వవిద్యాలయాల ప్రభావం పడ లేదు. సమాజం సమస్యలకి కూడా ఇది పట్టలేదు. విశ్వ విద్యాలయాలు కూడా పట్టించుకో లేదు. యూనివర్సిటీ సెటిల్‌మెంట్లు వాని బాహ్యవ్యాప్తి ఏకకాలంలో పుట్టిన పద్ధతులు అవడంచేత ఒకదానిచేత ఒకటి కొట్టబడినట్లు అయిపోయింది. ఒకరకం విశ్వవిద్యాలయం అధ్యాపకుల వైఖరి ఇంకోరకం విశ్వవిద్యాలయం అధ్యాపకుల వైఖరికి పొంతన కుదరక బయిట వారికి ఏది ఏమిటో తెలియని స్థితి ఏర్పడిపోయింది. ఈ కారణంచేత విశ్వవిద్యాలయాలలో బాహ్యవ్యాప్తి యీ Extra-Mural కార్యక్రమం సమాజ సంబంధమైన శాస్త్రాలలో మాత్రమే దట్టమై సాగుతూ వచ్చింది. అందులోకూడా పైకి వస్తూవున్న కార్మిక వర్గంలో విద్యాలోపాన్ని తీర్చడానికి మాత్రమే యీ కార్యక్రమం ఉపయోగపడుతూ వచ్చింది.

ఇప్పుడు రాబిన్స్ కమిటీవారు ఉన్నత విద్యలకు లక్ష్యాలు నిర్ణయించారు. ఆ జాతీయ పథకంలోనికి అవి గ్రహింపబడినాయి. అందువల్ల యిప్పుడు విశ్వవిద్యాలయాల ఈబాహ్యవ్యాప్తి, లేక బయటి విస్తరణ కూడా అధికం కావలసి వుంటుంది. అది జరిగేలోపల విశ్వవిద్యాలయాలు తామువున్న ప్రాంతంలో ప్రజా జీవనంలో నిర్వహించగల భూమిక ఎట్లాంటిదో ఇప్పుడు కొంచెం పరిశీలన చేయడం అవసరం.

ఇటువంటి పరిస్థితి వచ్చినప్పుడు ముందు ఆప్రాంతం ప్రజల అవసరాలు ఏమిటో మదింపు చేయడం అవసరం. అయితే ఆ మదింపు చేయడం ఎట్లా? దానికి ప్రతిపదికలు ఏమిటి? ఈ మొదలైన విషయాలను పరిశీలన చేయవలసి వుంది. ఈ పరిశీలనలో మొదట గ్రహించవలసిన విషయం ఇది. దేశంలో సమాజ సంబంధమైన దృష్టులు, వైఖరులు మారుతున్నాయి. ఇందుకు కారణం ఆర్థిక పరిస్థితులలో వచ్చిన విప్లవం. వీనిమూలంగా వికేంద్రీకృతిలో వుంటూవస్తున్న విశ్వవిద్యాలయాలు ప్రజాసమస్తం సంగతిని గూడా పట్టించుకోవలసిన పరిస్థితి ఏర్పడింది. అంటే ఇప్పుడు విశ్వవిద్యాలయాలు తమ ఇష్టం వచ్చినట్లు, చిత్తంవచ్చినట్లు, ప్రజలకోసం ప్రజల అవసరాలకోసం పద్ధతులను మార్చుకోవలసిన పరిస్థితి ఏర్పడింది; ఈపద్ధతిలో జాతీయ స్థాయిలో ప్రాంతీయ స్థాయిలో యీరెండు స్థాయిలలోను గూడా ఎట్లా వుండవలసి వుంటాయో తేల్చుకోవలసిన అవసరం ఏర్పడింది.

విశ్వవిద్యాలయాల వ్యాప్తివలన విద్యాధికులు ఎక్కువ అవుతున్నారు. విజ్ఞానం పెరుగుతున్నది. విజ్ఞానం ఆర్జిస్తున్న వారి సంఖ్య కూడా అధికం అవుతున్నది. అందుచేత ఉన్నత విద్యయొక్క పరిధులు కూడా విస్తరించవలసిన అవసరం ఏర్పడు తున్నది. ఉన్నత విద్యారంగంలో అభ్యయనావకాశాల పరిధి విస్తారం కావలసిన అవసరం ఏర్పడుతున్నది. ఇప్పట "రిసైన్డ్" కోర్సులు, "పార్ట్ టైము" కోర్సులు క్రమబద్ధతలో పెంపు పొందవలసిన వుంటుంది. పట్టభద్రులైన వారికి వారివారి వృత్తి ధర్మాలు స్థాయిని విశేషాలను బట్టి విజ్ఞాన అధ్యయనం జరిగేందుకు ఇవి ముఖ్యం. విద్య అంటే జీవితంలో ఏదో ఒక దశకు మాత్రమే పరిమితమైన సంగతి కాదు. జీవితాంతము విద్యను అభ్యసిస్తూ వుండాలి. అది ఒకవ్యక్తి ఒకవిధికార్యము. ఇది ఇట్టిదన్న అర్థము విద్యామానం అవుతూ వున్నకొద్దీ, పాఠశాలలను వదిలి వెళ్లిన అనంతరం కూడా జీవితంలో విద్యాభ్యాసం జరుగుతూవుండాలి అన్న విషయం అందరికీ అర్థం అవుతూ వస్తున్నది. పాఠశాలోత్తరదశా విద్య పద్ధతులను గురించి శ్రద్ధ అధికం అవుతూ వున్నది. సెకండరీ విద్య, ఉన్నత విద్య అన్న దశలను దాటిన అనంతరం అదనపలో నిర్దిష్ట భద్యను పొంది వున్న కారణాన్ని పునస్కరించుకొనే వయోజన విద్యయొక్క అవశ్యకత అధికం అవుతున్నదిగాని ఆపాందడం అన్నదాని లేమి వలన మాత్రం కాదు అన్న యదార్థవిషయం కూడా ఇప్పుడు అధికంగా గుర్తింపబడుతూవున్నది.

ఇట్లా విశ్వవిద్యాలయాలు ఇప్పుడు కొత్త పరిస్థితిని తట్టుకొన వలసిన అవసరంలో పడిపోతున్నాయి. కొత్త అవసరాలను తీర్చవలసిన కొత్తభూమికలను అవధరించవలసిన అవసరం వానికి ఇప్పుడు కల్గుతూ వున్నది. ఇది పెద్ద పని. ఉన్నత విద్యారంగంలో కొనసాగవలసి వున్న యీ పనిని అటు ప్రభుత్వ రంగము, ఇటు స్వయంపరిపాలనలో పడిచే విద్యాసంస్థలు కూడా సమంగా నిర్వహించవలసి వుంటుంది. శాఖరు విభాగాలు కూడా తమ తమ తాహత్తును బట్టి యీ కార్యక్రమాన్ని నిర్వహించవలసి వుంటుంది. ఈకార్య విభాగం దానిఅంతట జరగదు. డార్విన్‌గారి Natural selection పద్ధతి ఇక్కడ కుదరదు. దీనికి ఒక ఆలోచన, ఒక పథకం అవసరం. ఈపనిని చెయ్యడం చెయ్యాలని, పని పట్టు పథకాలు అనులు జరుగుతున్న తీరును మునుకొని చెయ్యాలి. ఇప్పట పూర్వపు,సాంప్రదాయకంగా వస్తున్న ఎల్లలను గూడా పాటించేందుకు వీలులేదు. ఇప్పట పరస్పరం సంప్రదించుకోవటం అవర్ధతి ని అనుసరించి వ్యవహరించడం మొదలైన అవసరం కూడా వుంది. ప్రాంతీయ ప్రతి పదికను ఈ ఆలోచన జరగవలసి వుంటుంది. అంతేగాక ఈపాఠశాలోత్తర విద్యావ్యాపన కార్యక్రమం నిర్వహణకు అవసరమైన కేటాయింపుల విషయంలో కూడా ఇదే విధంగా సంప్రదింపులు జరగాలి. ఈకార్యక్రమం నిర్వహణలో విశ్వవిద్యాలయాల, ప్రాంతీయ విద్యా అధికార వర్గాల, ఇంకా ఇతర సంస్థల ద్రవ్యాధారాలను సంయోజితం చేసి దీనిని క్రమపద్ధతిలో నిర్వహించాలి.

అయితే ఇప్పట ఒక విషయాన్ని మాత్రం బాగా పట్టించుకోవలసి వుంటుంది. విశ్వవిద్యాలయాలు ఇటువంటి కారణాల వలన ప్రాంతీయ స్థాయిలో పనిచేయవలసి వచ్చినా ఈకృషిలో ఆవిశ్వవిద్యాలయాల యొక్క జాతీయ స్థాయి గాని అంతర్జాతీయలక్షణము, దృక్పథముగాని దెబ్బతిని పోకూడదు. అటువంటి పని జరిగితే, అది విపరీత పరిణామాలకు దారి తీస్తుంది. యీ విశ్వవిద్యాలయాలు ఘోరంగా తయారవుతాయి అవితన పాఠశాలోత్తర విద్యా వ్యాపనంకోసం దెబ్బతినవలసిన అవసరం కూడా కన్పించదు. మాంచెస్టర్ విశ్వవిద్యాలయంలో జరిగిన సర్వేను బట్టి చూచినట్లయితే ఈరకమైన అధ్యయన పద్ధతులు అవడంచేత ఒకదానిచేత ఒకటి కొట్టబడినట్లు అయిపోయింది.

ఒకరకం విశ్వవిద్యాలయం అధ్యాపకుల వైఖరికి పొంతన కుదరక బయిట వారికి ఏది ఏమిటో తెలియని స్థితి ఏర్పడిపోయింది. ఈ కారణంచేత విశ్వవిద్యాలయాలలో బాహ్యవ్యాప్తి యీ Extra-Mural కార్యక్రమం సమాజ సంబంధమైన శాస్త్రాలలో మాత్రమే దట్టమై సాగుతూ వచ్చింది. అందులోకూడా పైకి వస్తూవున్న కార్మిక వర్గంలో విద్యాలోపాన్ని తీర్చడానికి మాత్రమే యీ కార్యక్రమం ఉపయోగపడుతూ వచ్చింది.

ఇప్పుడు రాబిన్స్ కమిటీవారు ఉన్నత విద్యలకు లక్ష్యాలు నిర్ణయించారు. ఆ జాతీయ పథకంలోనికి అవి గ్రహింపబడినాయి. అందువల్ల యిప్పుడు విశ్వవిద్యాలయాల ఈబాహ్యవ్యాప్తి, లేక బయటి విస్తరణ కూడా అధికం కావలసి వుంటుంది. అది జరిగేలోపల విశ్వవిద్యాలయాలు తామువున్న ప్రాంతంలో ప్రజా జీవనంలో నిర్వహించగల భూమిక ఎట్లాంటిదో ఇప్పట కొంచెం పరిశీలన చేయడం అవసరం.

ఇటువంటి పరిస్థితి వచ్చినప్పుడు ముందు ఆప్రాంతం ప్రజల అవసరాలు ఏమిటో మదింపు చేయడం అవసరం. అయితే ఆ మదింపు చేయడం ఎట్లా? దానికి ప్రతిపదికలు ఏమిటి? ఈ మొదలైన విషయాలను పరిశీలన చేయవలసి వుంది. ఈ పరిశీలనలో మొదట గ్రహించవలసిన విషయం ఇది. దేశంలో సమాజ సంబంధమైన దృష్టులు, వైఖరులు మారుతున్నాయి. ఇందుకు కారణం ఆర్థిక పరిస్థితులలో వచ్చిన విప్లవం. వీనిమూలంగా వికేంద్రీకృతిలో వుంటూవస్తున్న విశ్వవిద్యాలయాలు ప్రజాసమస్తం సంగతిని గూడా పట్టించు కోవలసిన పరిస్థితి ఏర్పడింది. అంటే ఇప్పుడు విశ్వవిద్యాలయాలు తమ ఇష్టం వచ్చినట్లు, చిత్తంవచ్చినట్లు, ప్రజలకోసం ప్రజల అవసరాలకోసం పద్ధతులను మార్చుకోవలసిన పరిస్థితి ఏర్పడింది; ఈపద్ధతిలో జాతీయ స్థాయిలోను ప్రాంతీయ స్థాయిలోను యీరెండు స్థాయిలలోను గూడా ఎట్లా వుండవలసి వుంటాయో తేల్చుకోవలసిన అవసరం ఏర్పడింది.

విశ్వవిద్యాలయాల వ్యాప్తివలన విద్యాధికులు ఎక్కువ అవుతున్నారు. విజ్ఞానం పెరుగుతున్నది. విజ్ఞానం ఆర్జిస్తున్న వారి సంఖ్య కూడా అధికం అవుతున్నది. అందుచేత ఉన్నత విద్యయొక్క పరిధులు కూడా విస్తరించవలసిన అవసరం ఏర్పడు తున్నది. ఉన్నత విద్యారంగంలో అభ్యయనావకాశాల పరిధి విస్తారం కావలసిన అవసరం ఏర్పడుతున్నది. ఇప్పట "రిసైన్డ్" కోర్సులు, "పార్ట్ టైము" కోర్సులు క్రమబద్ధతలో పెంపు పొందవలసిన వుంటుంది. పట్టభద్రులైన వారికి వారివారి వృత్తి ధర్మాలు స్థాయిని విశేషాలను బట్టి విజ్ఞాన అధ్యయనం జరిగేందుకు ఇవి ముఖ్యం. విద్య అంటే జీవితంలో ఏదో ఒక దశకు మాత్రమే పరిమితమైన సంగతి కాదు. జీవితాంతము విద్యను అభ్యసిస్తూ వుండాలి. అది ఒకవ్యక్తి ఒకవిధికార్యము. ఇది ఇట్టిదన్న అర్థము విద్యామానం అవుతూ వున్నకొద్దీ, పాఠశాలలను వదిలి వెళ్లిన అనంతరం కూడా జీవితంలో విద్యాభ్యాసం జరుగుతూవుండాలి అన్న విషయం అందరికీ అర్థం అవుతూ వస్తున్నది. పాఠశాలోత్తరదశా విద్య పద్ధతులను గురించి శ్రద్ధ అధికం అవుతూ వున్నది. సెకండరీ విద్య, ఉన్నత విద్య అన్న దశలను దాటిన అనంతరం అదనపలో నిర్దిష్ట భద్యను పొంది వున్న కారణాన్ని పునస్కరించుకొనే వయోజన విద్యయొక్క అవశ్యకత అధికం అవుతున్నదిగాని ఆపాందడం అన్నదాని లేమి వలన మాత్రం కాదు అన్న యదార్థవిషయం కూడా ఇప్పుడు అధికంగా గుర్తింపబడుతూవున్నది.

ఇట్లా విశ్వవిద్యాలయాలు ఇప్పుడు కొత్త పరిస్థితిని తట్టుకొన వలసిన అవసరంలో పడిపోతున్నాయి. కొత్త అవసరాలను తీర్చవలసిన కొత్తభూమికలను అవధరించవలసిన అవసరం వానికి ఇప్పుడు కల్గుతూ వున్నది. ఇది పెద్ద పని. ఉన్నత విద్యారంగంలో కొనసాగవలసి వున్న యీ పనిని అటు ప్రభుత్వ రంగము, ఇటు స్వయంపరిపాలనలో పడిచే విద్యాసంస్థలు కూడా సమంగా నిర్వహించవలసి వుంటుంది. శాఖరు విభాగాలు కూడా తమ తమ తాహత్తును బట్టి యీ కార్యక్రమాన్ని నిర్వహించవలసి వుంటుంది. ఈకార్య విభాగం దానిఅంతట జరగదు. డార్విన్‌గారి Natural selection పద్ధతి ఇక్కడ కుదరదు. దీనికి ఒక ఆలోచన, ఒక పథకం అవసరం. ఈపనిని చెయ్యడం చెయ్యాలని, పని పట్టు పథకాలు అనులు జరుగుతున్న తీరును మునుకొని చెయ్యాలి. ఇప్పట పూర్వపు,సాంప్రదాయకంగా వస్తున్న ఎల్లలను గూడా పాటించేందుకు వీలులేదు. ఇప్పట పరస్పరం సంప్రదించుకోవటం అవర్ధతి ని అనుసరించి వ్యవహరించడం మొదలైన అవసరం కూడా వుంది. ప్రాంతీయ ప్రతి పదికను ఈ ఆలోచన జరగవలసి వుంటుంది. అంతేగాక ఈపాఠశాలోత్తర విద్యావ్యాపన కార్యక్రమం నిర్వహణకు అవసరమైన కేటాయింపుల విషయంలో కూడా ఇదే విధంగా సంప్రదింపులు జరగాలి. ఈకార్యక్రమం నిర్వహణలో విశ్వవిద్యాలయాల, ప్రాంతీయ విద్యా అధికార వర్గాల, ఇంకా ఇతర సంస్థల ద్రవ్యాధారాలను సంయోజితం చేసి దీనిని క్రమపద్ధతిలో నిర్వహించాలి.

అయితే ఇప్పట ఒక విషయాన్ని మాత్రం బాగా పట్టించుకోవలసి వుంటుంది. విశ్వవిద్యాలయాలు ఇటువంటి కారణాల వలన ప్రాంతీయ స్థాయిలో పనిచేయవలసి వచ్చినా ఈకృషిలో ఆవిశ్వవిద్యాలయాల యొక్క జాతీయ స్థాయి గాని అంతర్జాతీయలక్షణము, దృక్పథముగాని దెబ్బతిని పోకూడదు. అటువంటి పని జరిగితే, అది విపరీత పరిణామాలకు దారి తీస్తుంది. యీ విశ్వవిద్యాలయాలు ఘోరంగా తయారవుతాయి అవితన పాఠశాలోత్తర విద్యా వ్యాపనంకోసం దెబ్బతినవలసిన అవసరం కూడా కన్పించదు. మాంచెస్టర్ విశ్వవిద్యాలయంలో జరిగిన సర్వేను బట్టి చూచినట్లయితే ఈరకమైన అధ్యయన పద్ధతులు అవడంచేత ఒకదానిచేత ఒకటి కొట్టబడినట్లు అయిపోయింది.

ఒకరకం విశ్వవిద్యాలయం అధ్యాపకుల వైఖరికి ఇంకోరకం విశ్వవిద్యాలయం అధ్యాపకుల వైఖరికి పొంతన కుదరక బయిట వారికి ఏది ఏమిటో తెలియని స్థితి ఏర్పడిపోయింది. ఈ కారణంచేత విశ్వవిద్యాలయాలలో బాహ్యవ్యాప్తి యీ Extra-Mural కార్యక్రమం సమాజ సంబంధమైన శాస్త్రాలలో మాత్రమే దట్టమై సాగుతూ వచ్చింది. అందులోకూడా పైకి వస్తూవున్న కార్మిక వర్గంలో విద్యాలోపాన్ని తీర్చడానికి మాత్రమే యీ కార్యక్రమం ఉపయోగపడుతూ వచ్చింది.

ఇప్పుడు రాబిన్స్ కమిటీవారు ఉన్నత విద్యలకు లక్ష్యాలు నిర్ణయించారు. ఆ జాతీయ పథకంలోనికి అవి గ్రహింపబడినాయి. అందువల్ల యిప్పుడు విశ్వవిద్యాలయాల ఈబాహ్యవ్యాప్తి, లేక బయటి విస్తరణ కూడా అధికం కావలసి వుంటుంది. అది జరిగేలోపల విశ్వవిద్యాలయాలు తామువున్న ప్రాంతంలో ప్రజా జీవనంలో నిర్వహించగల భూమిక ఎట్లాంటిదో ఇప్పట కొంచెం పరిశీలన చేయడం అవసరం.

ఇటువంటి పరిస్థితి వచ్చినప్పుడు ముందు ఆప్రాంతం ప్రజల అవసరాలు ఏమిటో మదింపు చేయడం అవసరం. అయితే ఆ మదింపు చేయడం ఎట్లా? దానికి ప్రతిపదికలు ఏమిటి? ఈ మొదలైన విషయాలను పరిశీలన చేయవలసి వుంది. ఈ పరిశీలనలో మొదట గ్రహించవలసిన విషయం ఇది. దేశంలో సమాజ సంబంధమైన దృష్టులు, వైఖరులు మారుతున్నాయి. ఇందుకు కారణం ఆర్థిక పరిస్థితులలో వచ్చిన విప్లవం. వీనిమూలంగా వికేంద్రీకృతిలో వుంటూవస్తున్న విశ్వవిద్యాలయాలు ప్రజాసమస్తం సంగతిని గూడా పట్టించు కోవలసిన పరిస్థితి ఏర్పడింది. అంటే ఇప్పుడు విశ్వవిద్యాలయాలు తమ ఇష్టం వచ్చినట్లు, చిత్తంవచ్చినట్లు, ప్రజలకోసం ప్రజల అవసరాలకోసం పద్ధతులను మార్చుకోవలసిన పరిస్థితి ఏర్పడింది; ఈపద్ధతిలో జాతీయ స్థాయిలోను ప్రాంతీయ స్థాయిలోను యీరెండు స్థాయిలలోను గూడా ఎట్లా వుండవలసి వు

స్మిత్ పరిపాలనపై గెరిల్లా యుద్ధం

రొడీషియా ఆఫ్రికన్ నాయకుని సూచన

డారెస్సలాం, సెప్టెంబరు 19 జింబాబ్వేలోస్థిరపడిన తెల్లవారిని ముప్పుతెప్పలు పెట్టస్తామని రొడీషియా ప్రభుత్వం విసేధించిన ఆఫ్రికుల జాతీయ సంఘం జింబాబ్వే ఆఫ్రికన్ నేషన్ యూనియన్ ప్రతినిధి ఇ. ఎం. పాసినోద్యా డారెస్సలాంలో తెలిపారు. ఇటీవల లండన్‌లో జరిగిన కామన్‌వెల్త్ ప్రీమియర్లవల్ల తన పార్టీకి స్మిత్ పరిపాలనపై గెరిల్లా యుద్ధం ప్రకటించడంకన్నా గత్యంతరం లేదనిఆయనఅన్నాడు

శ్రీ పతినోద్యా డారుస్సలాంలో 'జను' ప్రధాన ప్రతినిధి.

రొడీషియా అమలు పరచిన 1961 రిజ్యాంగం న్యాయ విరుద్ధమని దానిని తమ పార్టీ తిరస్కరించిందని బ్రిటిష్ వలస దారుల గవర్నర్ సర్ హాంగిల్స్ బ్రియ మించిన ఇంటెరిమ్ ప్రభుత్వాన్ని తన పార్టీ గురించదని ఆయన అన్నాడు.

కామన్ మహాసభలో బ్రిటిష్ ప్రభుత్వం స్మిత్‌కు రొడీషియా ప్రభుత్వాన్ని కొనసాగించమన్నట్లు సైగ చేసిందనే రొడీషియా ఆఫ్రికనులు భావిస్తున్నారని ఆయన అన్నారు.

మా సంఘం జను, పాయుధ ప్రతిఘటనకు పూనుకుంటుంది. ఈ రాజకీయపరిస్థితి పరిష్కారానికి మరొకదోవ కనిపించడంలేదు అని ఆయన అన్నారు.

'ఒరిస్సా మంత్రివర్గాన్ని బర్తరఫ్ చేయాలి'

రాష్ట్ర స్వతంత్ర పార్టీ కార్యవర్గం తీర్మానం

భువనేశ్వర్, సెప్టెంబరు 19 ఒరిస్సా మంత్రివర్గం ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందనీ కనుక దానిని బర్తరఫ్ చేయాలని రాష్ట్ర స్వతంత్రపార్టీ కోరింది.

ఈ పార్టీ కార్యవర్గం శనివారనాడు ఇక్కడ సమావేశమై మంత్రివర్గానికి సంబంధించి ఇటీవల జరిగిన రభసపై ఒకతీర్మానం చేసింది.

మంత్రులు ఒకరి నొకరు బాహాటంగా విమర్శించుకొంటున్నప్పుడు దారి ఎత్తేదాలను కప్పిపుచ్చటానికిప్రయత్నించిన మంత్రివర్గం సజావుగా గడవటం అసాధ్యమనీ అట్టి ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్నేకాక గౌరవాన్నయినా కలిగివుండజాలదనీ ఈ తీర్మానంలో పేర్కొన్నారు.

ఒరిస్సా ముఖ్యమంత్రి ఆరోగ్యపరిస్థితి

ఎర్నాకులం వెళ్లవద్దని సలహా

భువనేశ్వర్ సెప్టెంబర్ 19: ఒరిస్సా ముఖ్య మంత్రి శ్రీ పదాశివ త్రిపాటి కోలుకుంటున్నారు.

ఎ. ఐ. సి. సి. సమావేశానికి హాజరయ్యే నిమిత్తము ఎర్నాకులం పోవద్దని డాక్టర్లు ఆయనకు సలహా ఇచ్చారు.

''అక్టోబర్ 5 వ తేదీనుండి ప్రారంభమయ్యే రాష్ట్ర శాసన సభ సమావేశాలకు హాజరయ్యేందుకు ఆయన ఆరోగ్యము ఇంకా సరిగా లేదని, అక్టోబర్ 15 నుండి సమావేశాలకు హాజరుకాగలరని ఆశించడమైనదని "వైద్యులు ప్రకటించారు.

కలకత్తానుండి వచ్చిన ప్రముఖ వైద్యులు డా. జె. సి. బెనర్జీ నేటి ఉదయం శ్రీ త్రిపాటిని పరీక్షించారు.

పరిపాలనలో జాప్యం అవినీతి, అసమర్థత

నిర్మూలనకు నాగభూమి ముఖ్యమంత్రి నిర్ణయం

కోహిమా, సెప్టెంబరు 19: పరిపాలనలో జాప్యం, అసమర్థత, అవినీతి ,వీటిపై నాగాభూమి క్రొత్త ముఖ్య మంత్రి శ్రీ టి. యన్. అంగామీ యుద్ధం ప్రకటించారు.

రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల సమావేశంలో మాట్లాడుతూ రేనిపోని గొడవలు, అల్లర్లు అంటూ ఏమీ లేకుండా పనులు త్వరగా చెయ్యాలని తాము అదుర్దా పడుతున్నామన్నారు. అధికార వ్యవహారాలు శీఘ్రంగా పరిష్కరించాలని , అభివృద్ధి కార్య క్రమాలు చోర్డ మీద వ్రాసుకోవడంలో తృప్తి చెందరాదని పనులు జరిగే స్థలానికి బయలు దేరాలని ,చెనుకల ఖడిన ప్రాంతాలకు ప్రాధాన్యం ఇవ్వాలని స్థానిక వాయకులకు రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాలను ఎప్పటి కప్పుడు వివరిస్తూ అవినీతి మొదలంటా తొలగించాలని కోరారు. గ్రామపెద్దలకు, ఇతర ప్రజాప్రతినిధులకు తగు విలువను, దొరవాన్ని ఇవ్వాలని నిజాయితీగా పరిపాలన సాగించాలని, ఫీ ద్యా దులు రాగానే తగు చర్య తీసుకోవాలని సూచించారు

నాగసమస్య పరిష్కారం విషయంలో మనస్సు ఎప్పు మొహమాటా,సందేహంలేకుండా మాట్లాడు కోవాలని సభ్యులయిన ప్రతిపాదనలను పరిశీలించ వలసిందేనని చెప్పారు. శాంతి భద్రతలు కాపాడడంలో బలప్రయోగాన్ని నిరసించడం అనే మూలసూత్రాన్ని అనుసరించాలని చెప్పారు.

— — —

హైదరాబాద్, సెప్టెంబరు 17: ఆంధ్ర ,పదేశ్ గవర్నరు, పరిశమలు, వాణిజ్యం డైరెక్టరు స్థానే వాణిజ్యం, ఎగుమతులు ,పోర్టులు డైరెక్టరును తూకాలు, కొలతల కంట్రోలరుగా నియమించారు.

విజయవాడలో లారీలకు ప్రత్యేక స్టాండు ఏర్పాటుకు నిరసన సూచకంగా కృష్ణాజిల్లా లారీ యజమానుల సంఘంవారు 19 వ తేదీ ఉదయం లారీలలో విజయవాడ పుర వీధులలో ఊరేగుతూ కలెక్టర్ వద్దకు విజ్ఞాపన సమర్పించడానికి వెళుతున్న దృశ్యం.

తెల్లవారిని చుంబించినందుకు ఆడపిల్లలకు జైలుశిక్ష

పామ్‌ఐలండ్‌లో విచిత్ర జాత్యహంకారం

సిడ్నీ, సెప్టెంబర్ 19: 'పామ్ ఐలండు'-అన్న ద్వీపం పేరు చాలామంది వినివుండరు. ఇది ఆస్ట్రేలియాతీరంలో వుంది. క్వీన్స్‌లాండు రాష్ట్రం ప్రభుత్వం ఈ ద్వీపాన్ని పాలిస్తూ వుంటుంది. "టౌన్స్‌విల్", అనే పట్టణానికి ఈ ద్వీపం 95 మైళ్లలో వుంటుంది.

పామ్ ఐలండు చాలా అందమైన ప్రదేశం. ఇప్పుడు అచ్చట జాత్యహంకారంతో చాలా చిత్రవిచిత్రాలు అమలు జరుగుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ వార్తలకు సంగతి ఎంత నిజమో తేల్చడానికి సిడ్నీ విశ్వవిద్యాలయానికి చెందిన కొందరు ఆ ద్వీపానికి బయలుదేరి వెడుతున్నారు.

ఈ ద్వీపంలో ఆదిమజాతి జనం 1400 మంది దాకా వున్నారు. వారిది ఆ ద్వీపమే. ఎక్కడినుంచో వచ్చిన వారు కాదు. అట్లా వచ్చిన తెల్లవారు కూడా ఆ ద్వీపంలో నివసిస్తున్నారు. ఇప్పుడు వారిని, వీరిని గురించి వస్తున్న వార్తలు ఇట్లా వుంటున్నాయి:

ఆ ద్వీపంలో ఆదిమజాతి ఆడపిల్లలు శ్వేతజాతియులను చుంబించకూడదు. చుంబిస్తే ఆరువారాలు జైలుశిక్షవేస్తారట.

తెల్లవారు అచ్చట ఆదిమజాతి జనంతో కలిసి నాట్యములు జరపరాదు.

తెల్లవారు కానివారు తెల్లవాళ్లు నివసిస్తున్న ప్రాంతాలకు రారాదు.

కొంతమంది తెల్లజాతులకు చెందిన 'నర్సులు' "డాన్సు నిషేధాన్ని" పాటించలేదుట. అందుచేత వారిని అచ్చటనుంచి బహిష్కరించారు. ఈ బహిష్కరణకు కారణం ఇది అనలేదుగాని, అతి చిల్లర కారణం చెప్పి బహిష్కరించారు.

పామ్‌ఐలండులో ఆదిమజాతి జనం చేత రోజూ ఉదయాన్నే కవాతులు చేయిస్తూ వుంటారు. ఈ కవాతులకు ప్రతి ఒక్కరూ హాజరు కావాలి. కవాతుకు రాకపోయినా, ఆలస్యంగావచ్చినా, అది ఒక నేరం. దానికి శిక్ష ఇది: ఒకరోజు కూలీ తీసుకోకుండా పని చెయ్యాని. ఈ పనిని ప్రభుత్వం చేయించుకుంటుంది.

రాజధానిలో పిల్లలకు ప్రత్యేక సౌకర్యాలు

కార్పొరేషన్‌కు ముఖ్యమంత్రి సలహా

హైదరాబాద్, సెప్టెంబరు 19: రాజధానిలోని పిల్లలకు సౌకర్యాలను కల్పించుటకు ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకొని క్రొత్త ప్రాజక్టులను ప్రారంభించ వలసిందిగా హైదరాబాద్ మునిసిపలు కార్పొరేషన్‌ను ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి కోరారు.

నిన్న సాయంత్రంబాంక్‌బండ్‌వద్ద మునిసిపలు కార్పొరేషన్, లోకల్ లైబ్రరీ అథారిటీ కలిసి ఏర్పాటు చేసిన పిల్లల గ్రంథాలయమునకు ప్రారంభోత్సవం చేస్తూ ఈసందర్భము ఆర్థికంగాను, ఇతర రాష్ట్రప్రభుత్వ సహాయ సహకారాలు వుండగలవని కార్పొరేషన్‌కు ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. సంక్షేమ పథకాల ప్రయోజనమును పిల్లలు పూర్తిగా పొందేట్లు చూడవలసిందిగా ఆయన నగర పాలక సంఘానికి సూచించారు. లోకల్ లైబ్రరీ అథారిటి, కార్పొరేషన్ కలిసి మరో 19 గ్రంథాలయాలను ప్రారంభించదలచినందుకు ముఖ్యమంత్రి సంతోషం వెల్లడించారు. పిల్లల గ్రంథాలయాలు గూర్చి శ్రద్ధ వహిస్తున్నందుకు లోకల్ లైబ్రరీ అథారిటీని ఆయన అభినందించారు.

క్రొత్త మేయరు శ్రీ నర్సీ గురించి ప్రస్తావించి వారి హయాంలో నగరమును తీర్చి దిద్దుటకు కృషి జరుగగలదని ఆశిస్తున్నారని ఆయన అన్నారు.

మేయర్ శ్రీ నర్సీ అధ్యక్షోపన్యాసములో పౌర సౌకర్యాలను పెంపొందించుటకు కార్పొరేషన్ కృషి చేయగలదని చెప్పారు.

లోకల్ లైబ్రరీ అథారిటి అధ్యక్షుడు శ్రీ దేవులపల్లి రామానుజరావు నివేదిక సమర్పించి సమగ్రమైన గ్రంథాలయాలుగా మార్చుటకుగాను కార్పొరేషనునుండి 19 పటన మందిరాలను తీసుకొనాలని నిశ్చయించినట్లు తెలియజేశారు.

ప్రారంభంలో స్వాగతం చెపుతూ కవిష నగర్ శ్రీ అజిత్‌సింగ్ పిల్లలకు గ్రంథాలయ సౌకర్యాలు రూపం దాలుస్తున్నట్లు, ఈ సంవత్సరం కార్పొరేషన్ గ్రంథాలయం పెన్సుల క్రింద రు. 2నర లక్షలను వసూలుచేసియల్. యల్. ఎ. కి వప్పగించనున్నట్లు తెలియజేశారు. ప్రభుత్వంవారు మరో అంత మొత్తమును ఇవ్వగలరని అందుపలన కార్పొరేషన్ 19 పటన మందిరాలను, సామ్రాయక మందిరాలను నిర్వహణ నిమిత్తం వారికి అప్పగించనున్నట్లు శ్రీ సింగ్ చెప్పారు. బాలల వినోద కేంద్రముగా మార్చే నిమిత్తం బోట్ క్లబ్‌ను కార్పొరేషన్‌కు అప్పగించవలసిందిగా ప్రభుత్వాన్ని మరల కోరారు. శ్రీ టి. రాజగోపాలాచారి వందన సమర్పణ చేశారు.

భద్రతామండలి సభ్యత్వం

భారత్ అభ్యర్థిత్వంపై కైరోలో చర్చలు

కైరో, సెప్టెంబర్ 19: భద్రతామండలి సభ్యత్వానికి భారత్ అభ్యర్థిత్వం గురించి నిన్న నిక్కడ సమైక్య అరబ్బు రిపబ్లిక్కు విదేశాంగమంత్రి మహమూద్ రియాద్, భారత రాయబారి అప్పాపంత్ చర్చించారు.

పనితి అభివృద్ధి విభాగం ప్రధాన కార్యస్థానాన్ని ఢిల్లీలో పెట్టటం గురించి కూడా వీరు చర్చించారు.

అక్టోబరులో ఢిల్లీలో జరిగే సమ్మిళిత అరబ్బు రిపబ్లిక్కు, యుగోస్లావియా, భారత్ అధినాయిక సమావేశంలో చర్చకు రానున్న అంశాల గురించి కూడా వీరు చర్చించినట్లు తెలిసింది.

శ్రీ రియాద్ న్యూయార్క్కు వెడుతున్నారు. అక్కడ మూడు దేశాల విదేశాంగ మంత్రులూ కలుసుకొన్నప్పుడు ఈ సమావేశం అజెండాకు తుది రూపం ఇవ్వబడుతుందని అనుకొంటున్నారు.

రాజాజీ ఆరోగ్యం కోసం ప్రార్థనలు

హైదరాబాద్, సెప్టెంబరు 17: స్వతంత్రపార్టీ సంస్థాపకులు వృద్ధ రాజకీయవేత్త అయిన శ్రీ సి. రాజగోపాలాచారి గారి దీర్ఘ ఆయురారోగ్యము కోసం మొన్న శ్రీకాకుళము కొటేశ్వరస్వామి దేవాలయంలో రుద్రాభిషేకం పూజలు జరిగాయి. రాష్ట్ర స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ గొతులంగ్రన్న, స్వతంత్ర పార్టీ మహాసభ అధ్యక్షులు శ్రీ సిమ్మా జగన్నాథం ఈ పూజలను ఏర్పాటుచేయించారు.

భద్రతామండలి సభ్యత్వం

భారత్ అభ్యర్థిత్వంపై కైరోలో చర్చలు

కైరో, సెప్టెంబర్ 19: భద్రతామండలి సభ్యత్వానికి భారత్ అభ్యర్థిత్వం గురించి నిన్న నిక్కడ సమైక్య అరబ్బు రిపబ్లిక్కు విదేశాంగమంత్రి మహమూద్ రియాద్, భారత రాయబారి అప్పాపంత్ చర్చించారు.

పనితి అభివృద్ధి విభాగం ప్రధాన కార్యస్థానాన్ని ఢిల్లీలో పెట్టటం గురించి కూడా వీరు చర్చించారు.

అక్టోబరులో ఢిల్లీలో జరిగే సమ్మిళిత అరబ్బు రిపబ్లిక్కు, యుగోస్లావియా, భారత్ అధినాయిక సమావేశంలో చర్చకు రానున్న అంశాల గురించి కూడా వీరు చర్చించినట్లు తెలిసింది.

శ్రీ రియాద్ న్యూయార్క్కు వెడుతున్నారు. అక్కడ మూడు దేశాల విదేశాంగ మంత్రులూ కలుసుకొన్నప్పుడు ఈ సమావేశం అజెండాకు తుది రూపం ఇవ్వబడుతుందని అనుకొంటున్నారు.

రాజాజీ ఆరోగ్యం కోసం ప్రార్థనలు

హైదరాబాద్, సెప్టెంబరు 17: స్వతంత్రపార్టీ సంస్థాపకులు వృద్ధ రాజకీయవేత్త అయిన శ్రీ సి. రాజగోపాలాచారి గారి దీర్ఘ ఆయురారోగ్యము కోసం మొన్న శ్రీకాకుళము కొటేశ్వరస్వామి దేవాలయంలో రుద్రాభిషేకం పూజలు జరిగాయి. రాష్ట్ర స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ గొతులంగ్రన్న, స్వతంత్ర పార్టీ మహాసభ అధ్యక్షులు శ్రీ సిమ్మా జగన్నాథం ఈ పూజలను ఏర్పాటుచేయించారు.

రాజస్థాన్ మంత్రి వర్గంపై అవిశ్వాస తీర్మానం

జైపూర్, సెప్టెంబర్ 19: రాజస్థాన్ మంత్రివర్గంపై తెచ్చిన అవిశ్వాస తీర్మానాన్ని రాష్ట్ర శాసనసభ నేడు ప్రవేశపెట్టుకున్నది.

ప్రతిపక్షనాయకుడు మహారావల్ లక్ష్మణ్ సింగ్, జనసంఘవర్గం నాయకుడు శ్రీబైరాన్ సింగ్, శ్రీ ఉదయ్‌రాజ్‌సింగ్ (ఎస్. ఎస్. పి.) శ్రీ రామానంద్ అగర్వాల్ (మితవాద కమ్యూనిస్టు వర్గం నాయకులు) మురళీధర్‌వ్యాస్ (పి. ఎస్. పి.) లు సమిష్టిగా యీ తీర్మానాన్ని నోటీసు యిచ్చిఉన్నారు.

హరిజన, గిరిజన తెగల గురించిన సర్వే

1969 సెన్సస్‌లోగా జరుగవచ్చు

హైదరాబాద్,సెప్టెంబర్ 17:1969లో జనాభాలెక్కలు తీయడం ప్రారంభం అయ్యేలోగా వచ్చే మూడు సంవత్సరాలలో హరిజనులు, గిరిజనుల తెగలకు సంబంధించిన పరిశీలనకు సెన్సస్ సిబ్బంది శ్రద్ధవహించనున్నారు.

సెన్సస్ సూపరింటెండెంటు శ్రీ కె. వి. యన్. రావు ఈ సమాచారాన్ని వెల్లడిస్తూ ఇంతవరకు ఒనాభా లక్కల సిబ్బంది గ్రామాలకు సంబంధించి,సంతలు; పుట్టవాలు గురించి, నిర్జిత ప్రాంతాలలోని కళలు, వృత్తులు గూర్చిమాత్రమే శ్రద్ధవహించే వారని చెప్పారు

తెగల పరిశీలనకు ప్రాతిపదికగా కొన్ని వారాల క్రిందట హైదరాబాద్‌లో జాతీయ సదస్సుజరిగినట్లు అందులో గిరిజనులు, హరిజనులకు సంబంధించినంతవరకు అనుసరించవలసిన మార్గాలను చర్చించినట్లు ఆయన తెలియజేశారు.

''మాల'' కులంవారు వివిధ రాష్ట్రాలలో వివిధ పేర్లతో గుర్తించబడుతున్నారు.వస్తుతః రాష్ట్రపతి పుత్రర్యులో హరిజనులు గిరిజనుల జాబితాలలో ఈకులాల పేర్లు, తెగలు అన్నింటిని చేర్చారు. పునరుక్తి లేకుండా హరిజనులు ,గిరిజనుల జాబితాలను అవవరమైన చేర్పులు, మార్పులు చేసి కుదుపట్టం చేయుటకు ఈసర్వే జరుగుతున్నది.'' అని ఈవిషయాన్ని వివర్తిస్తూ శ్రీరెడ్ తెలియజేశారు.

— — —

పోలీస కాల్పులు: ప్రజా సోషలిస్టు సభ్యుల ఖండన

గ్వాలియర్‌లో అల్లర్లనుగురించి యథార్థ విషయాలు సేకరించడానికి కృషి చేస్తున్న ప్రజా—సోషలిస్టు సభ్యుల దళం గురువారం నాడు పోలీసులు జరిపిన కాల్పులను ఖండించింది. ఈ కాల్పులలో ఒక స్థానిక హోటలు యజమాని మరణించాడు. ఈ కాల్పుల విషయమై న్యాయ విచారణ జరుగాలని ఆ దళం కోరింది.

కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళిక ముసాయిదా

పార్లమెంటు పార్టీ సభ్యుల సమావేశంలో తీవ్ర విమర్శ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 19: పార్లమెంటు కాంగ్రెసు పార్టీ సభ్యుల సమావేశంలో పార్టీ ఎన్నికల ప్రణాళిక ముసాయిదాను తీవ్రముగా విమర్శించినట్లు తెలుస్తోంది.

పార్లమెంటు కాంగ్రెసు పార్టీ కార్యదర్శి శ్రీ రఘునాథ సింగ్ నేడు జరిపిన యీసమావేశానికి కాంగ్రెసు పార్టీ ప్రధాన కార్యదర్శిని శ్రీ సాధిక్ అలి అధ్యక్షత వహించారు. ఢిల్లీలో నివసిస్తున్న 40 మంది సభ్యులు హాజరయ్యారు.

నేటి సమావేశంలో 9మంది సభ్యులు చర్చలలో పాల్గొన్నారు. సమావేశము రేపు ముగుస్తుంది.

పార్టీ ఎన్నికల ప్రణాళిక అస్పష్టంగా వున్నదని, దేశమంతుల్కొంటున్న ముఖ్య సమస్యలకు సమాధానము అందులో లేదనీ, ప్రజలను ఆకర్షించలేదని సభ్యులు విమర్శించినట్లు తెలుస్తున్నది.

న్యాయమంత్రి శ్రీ ఫౌజక్ తమ ప్రసంగంలో ఎన్నికల ప్రణాళికలో కొన్నికొన్ని పట్టులలో ఉపయోగింపబడిన భాషను గురించి ప్రస్తావించి, ఆ భాష ఇంకా కొంతస్పష్టంగా వుండివుంటే బాగావుండేదని అన్నట్లు తెలుస్తున్నది. పార్టీ యొక్క విధానాలను గురించి, ఉద్దేశాలను గురించి ప్రజలకు ఎలావంటి అనుమానము కల్గనంతటి స్పష్టంగా వుండాలనికూడా ఆయన అన్నారట.

ప్రణాళికలో భారీపరిశ్రమలు, టెక్నాలజీ మొదలైన విషయాలను గురించి విదేశాలలో పనిచేస్తున్న భారత యువశాస్త్రవేత్తలను గురించి యీ ఎన్నికల ప్రణాళికలో ఒకభాగం వుంది. ఆ భాగాన్ని గురించి న్యాయమంత్రి ప్రస్తావించి కాంగ్రెసు ఎన్నికల ప్రణాళిక యీ యువశాస్త్రవేత్తలకు ఇంకా గట్టి విజ్ఞప్తి చేసివుండవలసిందని, దేశానికి తిరిగి వచ్చి ఇచ్చట జరుగుతున్న నిర్మాణ కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా వారికి విజ్ఞప్తి చేసి వుండవలసిందని ఆయన అన్నారు.

ఎన్నికల ప్రణాళికలో చైనా దురాక్రమణను గురించి ప్రస్తావించబడివున్న భాగాన్ని గూర్చి శ్రీ సి. డి. పాండే మాట్లాడారు. చైనా కొన్ని ప్రాంతాలను ఆక్రమించుకొన్నది. వాని విషయంలో కాంగ్రెస్ విధానం ఏమిటో ఇచ్చట స్పష్టంగా పేర్కొనివుంటే బాగుండేది అని ఆయన అన్నారు.

బ్యాంకులమీద సమాజంయొక్క కంట్రోలును సాధించేవిషయంలోకూడా శ్రీ పాండే కొన్నిసూచనలు చేశారు. ఈ కంట్రోలును కొనసాగించడంద్వారానాక, స్టేట్‌బ్యాంకు, సహకార బ్యాంకుల నిర్వహణము, నిర్వహణ నిర్వహణముద్వారా సాధించడం యోగ్యమైనదనీ ఆయన అన్నారు. ఈ విషయాలు ఒక్కటేకాదనీ, వ్యవసాయం అభివృద్ధి గురించి శ్రీ మొరార్జీ ఇచ్చిన ఆలోచనలు యీ ప్రణాళికలో దాగివే అని అంగీకరించలేదని శ్రీమతి పండితు వివరించారు.

ఇతరదేశాలనుండి అపార ధాన్యాల దిగుమతిని ఒకసంవత్సరాలలోగా నిర్మిస్తామన్న వాగ్దానం యీ ఎన్నికల ప్రణాళికలో చేర్చడాన్నిగూడా ఆమె విశదంగా విమర్శించినట్లు తెలుస్తున్నది.

రాజాసింగ్, శ్రీ మోరీ కూడా యీ ప్రణాళికను విమర్శించారు.

బీహార్ శాసనసభ సభాపతి భాషాద్వేషం

పాట్నా, సెప్టెంబరు 19 బీహారు శాసనసభ సభాపతి లక్ష్మీనారాయణ సుధాంశు ప్రధాన మంత్రి ఇందిరాగాంధికి స్వాగతమిచ్చేందుకు విమానాశ్రయానికివెళ్ళటానికి నిరాకరించారు.

ఇందుకు సంబంధించిన ఆహ్వానం ఆంగ్ల భాషలో అందటమే దీనికి కారణమని ఆయన చెప్పారు. ఈ ఆహ్వానాన్ని ఆయన త్రిప్పి పంపివేశారట. ఇట్లాగే ఒకజిల్లాలో నేటి ఒత్తి జరిగే విందుకు కూడా ఆహ్వానం ఆంగ్ల భాషలో రాగా తిరగకొట్టామనీ దరిమిలాన హిందీలో ఆహ్వానం వచ్చిందనీ ఆయన తెలియజేశారు.

అయితే బిడలు సుఆలిన్‌నే యెన్నుకొంటారు



సుఆలిన్ నెమ్మదిగా మీ నోటిలో కరుగుచుండగనే దాని ఆవిరులు మీ గుండె వడిశము, గొంతు నొప్పి, దగ్గు, ఊపిరి బాధలను అప్పటికప్పుడే తొలగించును.

Sualin

కలకండవలె రుచిగలిగిన ప్రఖ్యాతమైన దగ్గు మందు

Hamdard

ఢిల్లీ * కాన్పూరు * పాట్నా

హరిజన, గిరిజన తెగల గురించిన సర్వే

1969 సెన్సస్‌లోగా జరుగవచ్చు

హైదరాబాద్,సెప్టెంబర్ 17:1969లో జనాభాలెక్కలు తీయడం ప్రారంభం అయ్యేలోగా వచ్చే మూడు సంవత్సరాలలో హరిజనులు, గిరిజనుల తెగలకు సంబంధించిన పరిశీలనకు సెన్సస్ సిబ్బంది శ్రద్ధవహించనున్నారు.

సెన్సస్ సూపరింటెండెంటు శ్రీ కె. వి. యన్. రావు ఈ సమాచారాన్ని వెల్లడిస్తూ ఇంతవరకు ఒనాభా లక్కల సిబ్బంది గ్రామాలకు సంబంధించి,సంతలు; పుట్టవాలు గురించి, నిర్జిత ప్రాంతాలలోని కళలు, వృత్తులు గూర్చిమాత్రమే శ్రద్ధవహించే వారని చెప్పారు

తెగల పరిశీలనకు ప్రాతిపదికగా కొన్ని వారాల క్రిందట హైదరాబాద్‌లో జాతీయ సదస్సుజరిగినట్లు అందులో గిరిజనులు, హరిజనులకు సంబంధించినంతవరకు అనుసరించవలసిన మార్గాలను చర్చించినట్లు ఆయన తెలియజేశారు.

''మాల'' కులంవారు వివిధ రాష్ట్రాలలో వివిధ పేర్లతో గుర్తించబడుతున్నారు.వస్తుతః రాష్ట్రపతి పుత్రర్యులో హరిజనులు గిరిజనుల జాబితాలలో ఈకులాల పేర్లు, తెగలు అన్నింటిని చేర్చారు. పునరుక్తి లేకుండా హరిజనులు ,గిరిజనుల జాబితాలను అవవరమైన చేర్పులు, మార్పులు చేసి కుదుపట్టం చేయుటకు ఈసర్వే జరుగుతున్నది.'' అని ఈవిషయాన్ని వివర్తిస్తూ శ్రీరెడ్ తెలియజేశారు.

— — —

పోలీస కాల్పులు: ప్రజా సోషలిస్టు సభ్యుల ఖండన

గ్వాలియర్‌లో అల్లర్లనుగురించి యథార్థ విషయాలు సేకరించడానికి కృషి చేస్తున్న ప్రజా—సోషలిస్టు సభ్యుల దళం గురువారం నాడు పోలీసులు జరిపిన కాల్పులను ఖండించింది. ఈ కాల్పులలో ఒక స్థానిక హోటలు యజమాని మరణించాడు. ఈ కాల్పుల విషయమై న్యాయ విచారణ జరుగాలని ఆ దళం కోరింది.

కస్టమ్సు, ఎక్సయిజ్ అప్పీళ్లకు ట్రిబ్యునల్

పరిశీలనాబృందానికి ఆంధ్ర వాణిజ్య మండలి అధ్యక్షుని సూచన

మద్రాస్, సెప్టెంబరు 17: కస్టమ్సు, ఎక్సయిజు అప్పీళ్లను విచారించటానికి అర్థిక మంత్రిత్వమునకు సంబంధంలేని అప్పెలేట్ ట్రిబ్యునల్‌ను ఏర్పాటు చేయాలని శ్రీ వి. జి. ఎస్. వి. ప్రసాద్ సూచించారు.

ఆంధ్ర వాణిజ్య మండలి ప్రతినిధులు శ్రీ ప్రసాద్ నాయకత్వమున ఇవాళ ఉదయం కస్టమ్సు హౌస్ వద్ద శ్రీ డి. యన్. తివారి అధ్యక్షులుగావున్న కస్టమ్సు పరిశీలనా బృందాన్ని కలుసుకున్నారు.

అసిస్టెంటు కలెక్టరు తీర్పు పైన కస్టమ్సు అప్పెలేట్ కలెక్టరుకు అప్పీలు చేసుకునే అవకాశము పార్టీలకు వుండాలనీ, న్యాయశాస్త్ర సంబంధమైన అంశాలలో హైకోర్టు, సుప్రీంకోర్టులకు అప్పీలు చేసుకునే హక్కు కొనసాగాలని మండలి కోరింది. కస్టమ్సు టారిఫుకు, దిగుమతి వ్యవహార కంట్రోలు షెడ్యూలులకు పొంతన వుండాలనీ, దిగుమతి కంట్రోలు, సెంట్రల్ ఎక్సయిజు కస్టమ్సు అధికారుల మధ్య సమన్వయం వుండాలని మండలి సూచించింది. దేశంలోని రేవుపట్టణాలలో వద్దతులు ఒకే తీరులో వుండాలన్నారు. హోదాలు పైన పనికి ముందుగా ఎగుమతిదార్లు ఏర్పాటు చేయాలని చూడకుండా శీఘ్రపనిచేస్తే కూడా పని జరుగుటకు కస్టమ్సు అధికారుల్లో ఏర్పాటు చేయాలనీ, మద్రాస్ నుంచి రైల్లో సింహళానికి వెళ్లే సరుకుల తనిఖీని పూర్వంలాగే ఓడ్‌రేవే జరిపించాలనీ, సర్వీస్ అసెస్మెంటు విధానాన్ని ఆమోదించాలని కూడా మండలి కోరింది.

ఆంధ్ర వాణిజ్య మండలి అధ్యక్షుడు శ్రీ తివారి బృందాన్ని కలుసుకున్న వారిలో మండలి అధ్యక్షులు శ్రీ వి. జి. ఎస్. వి. ప్రసాద్, శ్రీ పిలకలాంజనేయులు, శ్రీ యం. నారాయణరావు, కార్యదర్శి శ్రీ యం. ఎస్. సాంబశివన్ వున్నారు.



జి.ఈ.సి. ఎవరెస్టు—మీరుకొనటానికి అత్యంత సుందరమగు సీలింగు పంకా

జి.ఈ.సి. వారి అద్భుత ఇంజనీరింగువల్ల చేయబడిన ఎవరెస్టు సీలింగు పంకా ఎంత ఉష్ణ పరిస్థితుల్లో నైనా వల్లదనమను నిచ్చును. భవిష్యత్తునకు దిశైను చేయబడిన ఈ పంకా ఏళ్ల తరబడి తగ్గని హొయలతో అందంగా ఉంటుంది.



1. ఇది వాలుగు సైజులలో దొరకును— 36", 48", 56", 60".
2. సరిగా పనిచేసే కోణములో బ్లేడ్లు ముందుగానే అమర్చబడినవి.
3. బేరింగులన్నీ ఒకే అంతర్భాగంలో— దీనివల్ల చుట్టూ తిరిగే భాగాం సంపూర్ణ స్థైర్యత.
4. ద్విగుణ రక్షణ గల్గి ప్రేళ్ళరుట.

G.E.C. మీ గ్యారంటీ

GEC/9/127

జి. ఇ. సి. సీలింగు పంకాలకు అధికారము పొందిన డీలర్లు:

లక్ష్మి ట్రేడింగ్ కార్పొరేషన్, 121-B, ఎస్.ఎస్.సి. లోప్ రోడ్, మద్రాసు-1. శ్రీ నర్సింగ్ ఎలక్ట్రిక్ స్టోర్స్, 232, గోపిందప్ప నాయుకన్ స్ట్రీట్, మద్రాసు-1. శ్రీ నర్సింగ్‌సాహా మదన్‌గోపాల్ ఎలక్ట్రిక్ కంపెనీ ప్రైవేట్ లి., 108, మంట్ స్ట్రీట్, మద్రాసు-1. వేల్ అండ్ కంపెనీ, 15, ముకతల్ స్ట్రీట్, వేపేరి, మద్రాసు-7. శ్రీ కిష్టా ఎలెక్ట్రికల్స్, "బ్రాడ్‌లాండ్స్" పోస్టుబాక్సు నెం. 427, ట్రిప్లికేన్, మద్రాసు-5. మూర్తి రేడియోస్, 12, బిగ్ స్ట్రీట్, కుంబకోణం. మూర్తి రేడియోస్, 5/6, మెయిన్ బజార్, సైదాపేట్. ది సౌత్ మద్రాసు ఏజెన్సీస్, పోస్టుబాక్సు నెం. 427, 16, వెస్ట్ బవుల్‌వార్డ్ రోడ్, తిరుచ్చురావల్లి. ది సదరన్ ఎలెక్ట్రికల్స్, 96, వెస్ట్ వంతైపేట్ స్ట్రీట్, మదురై. సెసిల్ & కంపెనీ, కాలేజిరోడ్డు, నాగర్‌కోయిల్. ది వెల్లూర్ రేడియో హవుస్, పోస్టుబాక్సు నెం. 30, ఆఫీసర్స్ లైన్, వెల్లూర్. స్టాన్‌డర్డ్ కమర్షియల్ కార్పొరేషన్, అవనాషి రోడ్, కోయంబత్తూర్. షా వాలేస్ అండ్ కంపెనీ లి., గ్రేస్ హిల్, కూనూర్. బాట్సా స్టోర్స్, నేతాజీ స్ట్రీట్, ఈరోడ్, అర్థమోహన్, 78,



భవిష్యత్తులో నీకు సంతోషం కలిగించడానికి ఒక చిన్న సూచనమాత్రం అన్నట్టున్నది. తీసుకో, అబ్బాయి!

బాల సంతోషం నాన్నా! అయితే ఇదేమిటి?

శదుపాయం వందల రూపాయలు. మీకడుగా ఈ బిలంలో కాదు మనా! యూనిట్లలో అన్నట్టున్నాయి!

యూనిట్లా? అవేమిటి?

అవును. యూనిట్ ట్రస్టు నుంచి వచ్చిన యూనిట్లు. ప్రతి యూనిట్ పది రూపాయల విలువచేస్తుంది. యూనిట్లలో వున్న డబ్బు అంతా వివిధ కంపెనీలలో పెట్టుబడి పెట్టబడి వుంది. ఇలాంటి సౌకర్యం ఒకప్పుడు కేవలం పెద్ద ధనవంతులకు మాత్రమే వుండేది.

అయితే యూనిట్లపై వచ్చే ఆదాయం ఏమిటి?

నేను కొన్న యూనిట్లపై గత సంవత్సరం 7 శాతం ఆదాయం వచ్చింది. నాకు వచ్చిన డివిడెండు మొత్తాన్ని తిరిగి పెట్టుబడి యూనిట్లు కొనడానికి ఉపయోగించాను. నీవుకూడా ఇదేవిధంగా చేయాలని నా కోరిక—ఈ విధంగా చేస్తే నీ డబ్బు వృద్ధి అవుతుంది. నీ మూలధనం పెరగడానికి తోడ్పడుతుంది. యూనిట్లలో పెట్టుబడి ఉదర్యవంతమైనదని అనుభవంవల్ల నీకే తెలుస్తుంది. నీకు క్రమం తప్పకుండా ఆదాయం వస్తుంది. అంతేకాదనుకో: రూ. 1000/-లు వరకు ఆదాయపు పన్ను వుండదు. తీసిన కంపెనీలలో పెట్టుబడి పెట్టడం జరుగుతుంది కనుక నీ మూలధనానికి భద్రతవుంటుంది. అంటే విశేషమేమంటే, నీకు డబ్బు చాలా అత్యవసరమైనప్పుడు యూనిట్లను యూనిట్ ట్రస్టుకు తిరిగి అమ్మివేయవచ్చు.



యూనిట్లు ఎట్లు కొనాలి? యూనిట్లను మీ పోస్టు ఆఫీసునుంచి కానీ, ప్రముఖ బ్యాంకుల బ్రాంచీలనుంచి కానీ, లేక అనుమతించబడిన స్టాక్ బ్రోకర్లవద్దనుంచి కానీ, లేక ట్రస్ట్ ఏజెంట్ల వద్దనుంచి కానీ కొనవచ్చును. క్రయ విక్రయాల వరలు వార్తా పత్రికలలో యూనిట్ చేత ప్రతి దినం ప్రకటించబడుతాయి.

యూనిట్ ట్రస్టులో పెట్టుబడి పెట్టండి ఈ పెట్టుబడి అత్యుత్తమమైనది.

యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా

45, వీర్ నారిమన్ రోడ్, ఫోర్ట్, బొంబాయి-1
*రిజర్వ్ బ్యాంకు బిల్డింగు, మద్రాసు-1
*8, కౌన్సిల్ హౌస్ స్ట్రీట్, కలకత్తా-1

DA-66/356

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radhakrishna, at the Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1. Editor: S. Sambhu Prasad, Phone: Madras: 29766, 29767 & 21747; Hyderabad: 42703.

ధరల నిలకడలేని అభివృద్ధి ప్రయోజనకారి కాదు

ద్రవ్యోల్బణం మూలకారణాలను కనిపెట్టాలని

రిజర్వుబ్యాంకుసూచన: 1965-66 నివేదికవిడుదల

బొంబాయి, సెప్టెంబరు 19: ధరలు నిలకడగా ఉండేట్లు చూడకుండా అభివృద్ధిని సాధించడం మనకు ఎంతమాత్రం సహాయకారి కాజాలదని రిజర్వుబ్యాంకు తన వార్షిక నివేదికలో పేర్కొన్నది.

1966 జూన్ 30 తేదీతో అంతమయిన సంవత్సరానికి సంబంధించిన ఈ నివేదికను నిన్న విడుదల చేశారు.

చతుర్థ ప్రణాళిక విజయవంతం కావాలంటే ద్రవ్యోల్బణానికగల మూల కారణాలను కనుగొని వాటిపై గట్టి దెబ్బ తీయాలని ఇది చాలా ముఖ్యమని ఈ నివేదికలో సూచించబడింది. అందులో ఇంకా ఇలా వున్నది.

"ఈ 1965—66 సంవత్సరం మన ఆర్థిక వ్యవస్థలో అనేక విధాలుగా చాలా ముఖ్యమయినట్టిది. అభివృద్ధిలో చాలా క్లిష్టమయిన ఘట్టాన్ని చేరుకున్నాం. అయితే ఇది చాలా తీవ్రమయిన అవక తవకలను కల్పించడమేగాక మున్ముందు అభివృద్ధికి సంబంధించిన వ్యూహాన్ని గురించి జాగ్రత్తగా పునరాలోచించవలసిన అగత్యాన్ని కూడా కల్పించింది."

"తృతీయ ప్రణాళిక కాలంలోఎదుర్కొన్న చిక్కులకు కొన్ని కారణాలున్నాయి. అవి నిధులు చాలా నిదానంగా పెరగడం అదే సమయంలో రక్షణకోసం అదనపు ఖర్చులు తగలడం. పైగా, ప్రభుత్వ ప్రయోజనకరంగా లలో పెట్టుబడులు బాగానే వృద్ధిఅయ్యాయి. రెండూ కూడా పెద్ద ఎత్తున బ్యాంకుల నుంచి అప్పులు తేవాగాయి."

"అటువంటి అనుభవం మళ్లీ కలుగకుండా జాగ్రత్తపడాలంటే, అనుకోని శక్తుల ప్రాబల్యాన్ని, వత్తిడిని, ఎదుర్కోవడానికి ఆర్థికంగా తగు కట్టుదిట్టం మందుగానే చేసుకోవాలి. చతుర్థ ప్రణాళికను అమలు చేస్తున్నప్పుడు ఈ విషయం శ్రద్ధగాగుర్తుంచుకోవాలి."

"ప్రణాళిక స్వరూపం కంటే అందులో విషయాలు, దాని అమలు ఎక్కువ ప్రాముఖ్యం చతుర్థప్రణాళికా కాలంలో నోట్లు అచ్చువేయడం ద్వారా నిధులుసమకూర్చడం జరుగరాదని ప్రభుత్వం నిర్ణయించింది. అంటే ఇప్పుడున్న ద్రవ్యోల్బణపు వత్తిడుల విషమించరాదు సాలుపరి ఖర్చులు క్రమబద్ధం చేసేవ్యవస్థను అనుసరించాలి. ఆసందర్భంలో మిగల నిధుల తీరు, వస్తుసామగ్రి సప్లయి, ధరలపై అవత్తిడి జరగుడాన్ను దృష్టిలో వుంచుకోవాలి.

"ద్రవ్యోల్బణపు వత్తిడుల లగ్గించుటకు స్వల్పకాలిక వ్యూహం యొక్క ప్రధాన లక్ష్యం కావాలి. నిలయినంత తక్కువ సమయంలో స్వయంపోషకతను సాధించడం దీర్ఘకాలిక వ్యూహం యొక్క లక్ష్యం కావాలి.

"నోట్లు ముద్రించి కలిపినముగా అదుపు చేయడం స్వల్పకాలిక వ్యూహంలో ముఖ్యమయిన అంశం. వచ్చే కొద్ది సంవత్సరాలలోను వస్తుసామగ్రి ఉత్పత్తి అధికంచేసేందుకు పథకం వేయడంకూడా అవసరం. దీనివల్ల ధరలు నిలకడగా వుండేందుకు, స్వచ్ఛందంగా డబ్బు మిగుల్పుకునేందుకుదోహదం లభిస్తుంది.

"ఈదృష్ట్యా చూస్తే చతుర్థ ప్రణాళికల వ్యవసాయానికి కీలక పాత్ర వుంటుంది ఎందుకంటే ఆరంగమే వస్తువులను సప్లయి చేస్తుంది. లేదా అన్ని ముడి పదార్థాలను అందజేస్తుంది."

"పారిశ్రామిక రంగం: ఇందులో విదేశీ ద్రవ్యలోపం వల్ల కొన్ని చిక్కులు ఏర్పడ్డాయి. విదేశీ సహాయం పునరుద్ధరించబడడం ప్రజట్టేతర సహాయం ఎక్కువచేయడం మూలంగా ఈచిక్కులు చాలావరకు తొలగిపోగలవు. ఉత్పత్తిల పెరుగుదలలు,ధరల నిలకడకు లబడి ఎక్కువ పెట్టుబడులకు దోహదమిస్తాయి."

"స్వయంపోషకతకు సంబంధించిన దీర్ఘకాలిక వ్యూహంలో ఎగుమతుల వృద్ధి, దిగుమతుల ప్రత్యామ్నాయం అనేవి చాలా ముఖ్యం. ఈఎగుమతుల సమస్యను జాతీయ స్థాయిలో పరిశీలించాలి. ప్రభుత్వం పరిశ్రమలు, వ్యవసాయం అందరూ అవాస్తవస్థాయిలో పూర్తిగా సహకరించి వీలయినంత ఎక్కువగా ఎగుమతులు జరిగేట్లు చూడాలి. దిగుమతుల ప్రత్యామ్నాయం కూడా ముఖ్యమైన దేమీ కాదు. దానివల్ల విదేశాలపై ఆధారపడడం తప్పుతుంది."

"మూడవ ప్రణాళికల ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి ఎగుడు దిగుడులుగా వున్నది. పైగా మందకొడిగా సాగింది. వ్యవసాయం, పరిశ్రమలు రెండూ కూడా ప్రణాళికా లక్ష్యాలను అందుకో లేకపోయాయి. ఎర్రలు సూలంలో కురవక ఎరువులు,క్రిమిసంహారక మందులు చాలినంతగా అందక వ్యవసాయోత్పత్తిలో అభివృద్ధి మందగించింది. 1964—65 లెక్కలు చూస్తే 1965—66 లో ఈఉత్పత్తి పెరుగుదల 2.8 శాతం మాత్రమే. కనిపించిన లక్ష్యం 5 శాతం."

"పారిశ్రామిక రంగంలో ఉత్పత్తి 1960—61 లెక్కలతో పోలిస్తే 39 శాతం పెరుగుదల కనిపించింది. అయితే వేసుకున్న లెక్క మాత్రం 70 శాతం."

"జాతీయాదాయం యదార్థమయిన లెక్కలతో చూస్తే, 2.5 శాతం పెరుగుదల(వార్షిక సగటు) కనుపించింది. మొదటి నాలుగేండ్లలో మాత్రం ఇది 4.3 శాతం తేలింది. కాని ప్రణాళికలో వేసుకున్న లెక్క 6 శాతం."

"జనాభా సాలీనా 2.5 శాతం చొప్పున పెరుగుతూ వచ్చింది. అందువల్ల ప్రణాళికాంతానికి తలకి యదార్థమయిన జాతీయాదాయంలో పెరుగుదలఏమీ కనుపించలేదు"

"తృతీయ ప్రణాళికలో ప్రభుత్వ రంగంలో చేసే మొత్తం ఖర్చు రు 7697 కోట్ల పరిమితిని దాటింది. అయితే పెట్టుబడులు మాత్రం తగ్గిపోయాయి. దీని కారణం ధరల పెరుగుదల."

"డబ్బు సప్లయి ప్రణాళికా కాలంపై 57.9 శాతం పెరిగింది. కరెన్సీకి సంబంధించినంతవరకు ఈపెరుగుదల 44.6 శాతం."

"ఆదాయవృద్ధి—కొనుగోలు శక్తి వృద్ధి మధ్య గల యిట్టి వ్యత్యాసం వల్ల ఆర్థిక వ్యవస్థలో గిరాకీ వత్తిడి అధికమయింది. తత్ఫలితంగా ఐదేండ్లలోను ధరలు 32.2 శాతం పెరిగాయి. నిజానికి రెండేండ్లలోను 22శాతం పెరుగుదల కనుపించింది."

"ద్రవ్యోల్బణ పరిస్థితుల మూలంగా ధరలు గిట్టుబాటు గాక ఎగుమతుల వృద్ధి నిలచి పోయింది. కఠిన మయిన కంట్రోళ్లు మనుయిన పని లేదు."

సొగసైన కురులు

రీటా

ఏవుగా, అందంగా జుట్టును పెంచుతుంది

ఒకరి శిరోజ సౌందర్యంచూచి మరొకరు ఇక ఎంతమాత్రం అసూయపడవలసిన అవసరం లేదు. రీటా వాడి మీ కురుల సౌభాగ్యాన్ని వృద్ధి చేసుకోండి.

ఏజెంటు కంపెనీ, మద్రాసు 1

A-20 TG.

ధరల పెరుగుదలను అరికట్టడానికి మాతో సహకరించండి



బడ్జెట్ ల్యాంప్‌లు

రూపాయి మారకం విలువ తగ్గింపునకు ముందున్న ధరలే

బడ్జెట్ ఎలెక్ట్రికల్స్ లిమిటెడ్

45-47, వీర్ నారిమన్ రోడ్, బొంబాయి-1. మరిన్ని వివరాలకు మీ సమీపాన గల బ్రాంచీని కలవండి.

Bud 66-275 TG.

విల్లీర్స్

Villiers



మార్కు 12, 1. 90 హెచ్. పి. 3400 ఆర్. పి. ఎమ్.
మార్కు 25, 3. 4 హెచ్. పి. 3000 ఆర్. పి. ఎమ్.
రైట్ వెయిట్ • హెవీ డ్యూటీ.పెట్రోల్/కిరోసిన్
అండర్ పెట్రోల్, ఏర్ కూల్డ్ ఎంజన్స్.

భారత దేశంలో నిర్మించువారు:
ది ఎన్‌ఫీల్డ్ ఇండియా లిమిటెడ్, మద్రాసు.

వ్యవసాయం మరియు పరిశ్రమలకు

పీటికి అనుకూలం:
పంపింగ్ సెట్లు,
పవర్ టిల్లర్స్,
పవర్ స్ప్రేయర్స్,
రైట్ వెయిట్
జెనరేటింగ్ సెట్లు
మరియు ఇతర ప్రయోగములకు

పరిశ్రమ పరిపక్వ పరుచును.

GREAVES COTTON

గ్రీవ్స్ కాటన్ అండ్ కం., లిమి., 19, పెరెస్ రైస్ వీర్, మద్రాసు 2, సిలేస్ రోడ్, బెంగుళూరు. ఫ్రీ ప్రెస్ రోడ్, కోయంబత్తూర్. పరేడ్ మైదాన్ రోడ్, హైదరాబాద్.

బీహారుకు ఇతోధిక సహాయం అందజేయాలని నిర్ణయం

ప్రధానమంత్రి వెల్లడి: ధరల పెరుగుదల తప్పనిసరి అయినా సామాన్యుని అవసరాలు తీర్చడంలో కృషి

మాంఘీర్, సెప్టెంబరు 19: వరదలు, వర్షాభావం, రెండింటికీ గురియై అవస్థలు పడిన బీహార్ ప్రజలకు ఇతోధికంగా సహాయపడాలని భారత ప్రభుత్వం నిశ్చయించినట్లు ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నేడిక్కడ వెల్లడించారు.

పోలో గ్రౌండ్సులో సుమారు లక్షమంది హాజరయిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ ఇది ఒక్క బీహారు సమస్య మాత్రమే గాదని యావద్భారతానికీ సవాలు వంటిదని శ్రీమతి ఇందిరాగాంధి ప్రకటించారు.వరదలు,వర్షాభావం మూలంగా ఏర్పడిన పరిస్థితులను తాము స్వయంగా పరిశీలించామని, అవి కల్పించిన సమస్య లీ వరదలను కూడా అర్థం చేసుకున్నామని తెలిపారు.

ముఖ్యమంత్రి శ్రీ కె. బి. సహాయ్ వెంటరాగా ప్రధాన మంత్రి ఈ ఉదయం విమానంలో ఇక్కడకు వచ్చారు. విమానాశ్రయం నుంచి పోలో గ్రౌండ్సుకు వెడుతుండగా మార్గమధ్యంలో ఇరు వైపులా చేరిన జనం హర్షధ్వానాలు గావించారు. సభలో శ్రీమతి ఇందిర ఇంకా ఇలా అన్నారు.

"యు. పి., మధ్యప్రదేశ్, ఒరిస్సాలు కూడా వర్షాభావం వల్ల బాధలు పడుతున్నవి. వీటి వల్ల రైతులకు తీవ్ర సమస్య లేర్పడినవి. మనకు ఆహారధాన్యాలు సంపించే అనేకదేశాలు కూడా వర్షాభావానికి గురయినవి. కనుక ఈ దేశాలనుంచి చాలినంత సప్లయిలు తెప్పించుకోవడం సాధ్యంకాదు. మనశక్తి సంపదల పూర్తి వినియోగానికే మనం ఇంక గట్టి ప్రయత్నాలు చేయాలి".

"దేశం తన ఆర్థిక వ్యవస్థను సక్రమంగా పెంపొందించు కొంటూంటే మన సరిహద్దులపై విదేశాలు అకస్మికంగా దాడిచేశాయి. ఆపిదప ప్రకృతి సహజమయిన ప్రమాదాలు కొన్ని సంభవించాయి. అభివృద్ధి చెందే ఏదేశంలో నయినా ధరలు పెరగడం తప్పనిసరి అయితే మన దేశదేశంలో ఇదొక పెద్ద సమస్య అయి కూర్చొన్నది. న్యాయమయిన ధరలకు కనీస అవసరాలన్నీ సామాన్యునికి సమకూరేటట్లు ప్రభుత్వం తనకు చేత నైనది చేస్తుంది."

"మనఆర్థిక వ్యవస్థ పక్క బరచుకోవడంలో తోటి దేశాల వారి సహాయం అర్థిస్తున్నాం. కాని చివరకు మనం స్వశక్తి పైనే నిలబడాలి."

"కఠోరతకాలంలో మరీ అవస్థ నడేస్తేరే. అయినా ధైర్యంగా వారు తమమీద తెచ్చుకోగలరని, ఇతరులను మార్గం చూపగలరని ఆశిస్తున్నాను."

మాజీ ముఖ్యమంత్రి కే. శే. శ్రీకృష్ణ సిన్హా రాష్ట్రానికి చేసిన సేవలను శ్రీమతి ఇందిరా వివరించారు. ఆయనను స్తుతించారు. శ్రీ కె. బి. సహాయ్ అధ్యక్షత వహించారు.

ప్రస్తుత మంత్రులలో 5వ వంతుకు కాంగ్రెస్ టిక్కెట్లు లభించక పోవచ్చు

విచ్ఛిన్నకర శక్తులకు ప్రోత్సాహము

కాంగ్రెసుపై రంగా విమర్శ

బెల్లారు, సెప్టెంబరు 17: కాంగ్రెసు పార్టి అన్ని రంగాలలోను విచ్ఛిన్నకర శక్తులను ప్రోత్సహిస్తున్నదని శ్రీ రంగా నిరూపించారు.

బెల్లారు జిల్లా స్వతంత్రపార్టీ ఏర్పాటు చేసిన రాజకీయ పాఠశాలకు నిన్న ప్రారంభోత్సవం చేస్తూ ఆయన యింకా యిలా అన్నారు. "రైతుల, వ్యాపారుల, మధ్యతరగతి ప్రజల సాంఘిక ఆర్థిక స్థిరత్వాన్ని చెడగొట్టేందుకు కాంగ్రెసు పూనుకుంది. కాంగ్రెసు నాయకులు ప్రజాస్వామ్యానికి అనుగుణం కాని పద్ధతులను అనుసరిస్తున్నారు. నిజాయితీగల మంచి ప్రభుత్వాన్ని కాంగ్రెసు సమకూర్చలేక పోయింది. గనుక కాంగ్రెసు కు వ్యతిరేకంగా వోటుచేయడం ప్రజాస్వామ్యవాదుల పవిత్ర ధర్మం.

రాజకీయపాఠశాలకు 100 మంది యువకులు హాజరయ్యారు. శ్రీయుతులు బి.రామచంద్రారెడ్డి, కె. బావయ్య ,సి. వి. కృష్ణారెడ్డి , రమణారెడ్డి, డి. నరసింహంగార్లు ఉపన్యసించారు. శ్రీ పి. రాజగోపాల్‌నాయుడు పాఠశాల ప్రిన్సిపాల్. (స్వ వి)

తేలు కాటుకి బాలుని మరణం

మద్రాసు, సెప్టెంబరు 17: చికిత్స నిమిత్తం నిన్న జనరల్ ఆస్పత్రిలో చేర్చబడిన రఘుపతి అనే 16 సంవత్సరాల బాలుడు ఇవాళ ఉదయం చనిపోయాడు. వానిని తేలుకుట్టినట్లు తెలుస్తోంది.

మీ డబ్బును



సేవాపరాయణులు మరియు నిపుణులు

అయిన కేషియర్‌లు

పంజాబ్ నేషనల్ బ్యాంక్ యొక్క

టెల్లర్ సిస్టమ్*

సహాయంతో అందచేయగలరు

* టి. యస్. అంటే టోకెన్లు లేకుండా చేయుటకు సవరణం లేకుండా, మీ చెక్కులపై నగదు యిచ్చే విధానం.

PR-PNB-6595-Tel